1 St Year Happy Work Anniversary.

షణ్ముఖ SHANMUKHAVELUGU

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు

తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

Good for Health

Best for Readers

THE POWER OF PEN

సంపుటి : 3 సంచిక : 127

గురువారం 14 మే 2026 పేజీలు 8 వెల : రూ.3

Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.


## అమెరికా 51వ రాష్ట్రంగా వెనెజువెలా... ట్రంప్ పోస్టుతో దుమారం

ట్రంప్ పోస్టును ఖండించిన వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షుడు డెల్సీ రోడ్రిగ్జ్

ఎయిర్ ఫోర్స్ వన్ విమానంలో మార్కో రుబియో ప్రయాణిస్తున్నట్లు పోస్టు

చైనా అధ్యక్షుడితో సమావేశానికి ముందు పోస్టుపై చర్చ



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, మే 13)

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెనెజువెలాను అమెరికాలోని 51వ రాష్ట్రంగా పేర్కొంటూ ఒక గ్రాఫిక్ ఫొటోను సామాజిక మాధ్యమంలో పంచు కున్నారు. ఈ పోస్టు తీవ్ర దుమారం రేపింది. ట్రంప్ పోస్టును వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షుడు డెల్సీ రోడ్రిగ్జ్ తీవ్రంగా ఖండించారు. ▶మిగతా 2లో

## రైతులకు గుడ్ న్యూస్.. పంటల మద్దతు ధరను పెంచుతూ కేంద్రం నిర్ణయం

ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశం

రైతుల సంక్షేమం, మౌలిక సదుపాయాల అభివృద్ధిపై కీలక నిర్ణయాలు

క్వింటాల్ వరికి రూ. 2,441గా మద్దతు ధర



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, మే 13)

ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయం దేశవ్యాప్తంగా ఉన్న రైతాంగానికి భారీ ఊరటనిచ్చింది. రాబోయే ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రైతుల సంక్షేమం, మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. రైతుల ఆదాయాన్ని రెట్టింపు ▶మిగతా 2లో

## బలపరీక్షలో నెగ్గిన విజయ్ సర్కార్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 13)

తమిళనాడు నూతన ముఖ్యమంత్రిగా ఎన్నికైన టీవీకే అధినేత విజయ్ శాసనసభలోనూ తన బలాన్ని నిరూపించుకున్నారు. బుధవారం జరిగిన బలపరీక్షలో విజయ్ ప్రభుత్వం స్పష్టమైన మెజార్టీతో నెగ్గింది. బలపరీక్షకు సంబంధించి ఈ ఉదయం విజయ్ సభలో తీర్మానం ప్రవేశపెట్టారు. దీనిపై చర్చ చేపట్టిన అనంతరం స్పీకర్ ఓటింగ్ నిర్వహించారు. ఇది ఆసక్తికరంగా సాగింది. సాధారణ ఓటింగ్ మాదిరిగా కాకుండా.. ఒక్కో సభ్యుడి పేరు పిలుస్తూ ఎమ్మెల్యేల సమ్మతిని సభాపతి నమోదు చేసుకున్నారు.

ఇందులో విజయ్ ప్రభుత్వానికి మద్దతుగా 144 మంది ఎమ్మెల్యేలు ఓటేశారు. 22 మంది సభ్యులు వ్యతిరేకించారు. బలపరీక్ష సమయంలో అసెంబ్లీ నుంచి డీఎంకే సభ్యులు వాకౌట్ చేశారు. టీవీకే ప్రభుత్వానికి కాంగ్రెస్, వీసీకే, ఐయూఎంఎల్ పార్టీలు మద్దతిచ్చాయి. అన్నాడీఎంకే రెబల్ ఎమ్మెల్యేలు కూడా సీఎంకు అనుకూలంగా ఓటేశారు.

అన్నాడీఎంకే జం అన్నాడీఎంకేఅంతకుముందు చర్చ సందర్భంగా శాసనసభలో ఒకింత గందరగోళం నెలకొంది. అన్నాడీఎంకే అధినేత, మాజీ సీఎం పళనిసామి మాట్లాడుతూ.. విజయ్‌పై ▶మిగతా 2లో



# ఇది కొత్త రియాలిటీ... దీన్ని ప్రోత్సహిద్దాం

▶ 2లో

**వర్క్ ఫ్రం హోమ్ విధానాన్ని ప్రోత్సహించాలని సీఎం చంద్రబాబు పిలుపు**

**పశ్చిమ ఆసియా యుద్ధ నేపథ్యంలో ప్రధాని 8 సూచనలను పాటిద్దామన్న ముఖ్యమంత్రి**

**క్వాంటమ్ వ్యాలీతో అమరావతి నుంచి ప్రపంచానికి కంప్యూటర్లు అందిస్తామన్న సీఎం**

(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 13)

ఇంటి నుంచే ప్రపంచం మొత్తం పనిచేసే పరిస్థితి వస్తోందని, ఈ నూతన వాస్తవికతను అందరూ ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రభుత్వంలోనూ భవిష్యత్తులో ఈ తరహా విధానాన్ని అమలు చేసే అవకాశాలు వస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. పశ్చిమ ఆసియాలో యుద్ధ వాతావరణం నెలకొన్న నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ జాతికి ఇచ్చిన 8 పొదుపు సూచనలను రాష్ట్ర ప్రజలందరూ పాటించాలని ఆయన పిలుపునిచ్చారు. ఇలాంటి క్లిష్ట సమయాల్లో ప్రభుత్వాలతో పాటు పౌరులు కూడా బాధ్యతగా ఉండి ఆర్థిక ఇబ్బందులను అధిగమించాలని సూచించారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం తరపున ఒకటి రెండు రోజుల్లో ప్రత్యేక కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు.

## సైబర్ నేరాలపై చంద్రబాబు ఉక్కుపాదం.. కట్టడికి ప్రత్యేక యాక్షన్ ప్లాన్

ఏపీలో సైబర్, ఆర్థిక నేరాలపై సీఎం చంద్రబాబు ఉన్నత స్థాయి సమీక్ష

రాష్ట్రవ్యాప్తంగా బాధితులు రూ. 652 కోట్లు నష్టపోయారని వెల్లడి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 13)

రాష్ట్రంలో పెరిగిపోతున్న సైబర్, ఆర్థిక నేరాల నియంత్రణపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ నేరాల కట్టడికి పటిష్ఠమైన యాక్షన్ ప్లాన్ రూపొందించడమే లక్ష్యంగా సచివాలయంలో బుధవారం ఆయన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.

## స్థాయి మరిచి ప్రధానిపై విమర్శలా?



(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 13)

మాజీ మంత్రి పేర్ని నాని తన స్థాయి మరిచి ప్రధానిని విమర్శించడం సిగ్గుచేటని మంత్రి కొల్లు రవీంద్ర, భాజపా నాయకులు మండి పడ్డారు. మచిలీపట్నంలో వారు విలేకరు లతో మాట్లాడారు. దేశ భవిష్యత్తు కోసం నిత్యం శ్రమిస్తున్న ప్రధాని మోదీపై కారుకూతలు కూస్తున్న పేర్ని నానికి ప్రజలే బుద్ధి చెబుతారని వ్యాఖ్యానించారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ పట్ల ప్రధాని చూపిస్తున్న ఆదరణను జీర్ణించుకోలేని వైకాపా అధినేత జగన్.. పేర్ని నాని వంటి అవినీతిపరులతో మోదీపై విమర్శలు చేయిస్తున్నారని ధ్వజమెత్తారు. హైదరాబాద్, బెంగళూరు, తాడేపల్లిలో ప్యాలెస్‌లు కట్టుకున్న జగన్, తన అరాచకాలను దాచిపెట్టి అమరావతిలో చంద్రబాబు కట్టుకునే ఇంటి గురించి ఏడవడమెందుకని ప్రశ్నించారు. జగన్ నేరాలను చూసి భయపడిన వైఎస్సార్.. అతన్ని రాష్ట్రానికి దూరంగా ఉంచింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. రాజధాని అమరావతి నిర్మాణంపై ▶మిగతా 2లో

## రొయ్యల మేత ధరల పెంపు అసమంజసం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 13)

రాష్ట్రంలో రొయ్యల మేత ధరల్ని పెంచుతూ ఏకపక్షంగా తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే నిలిపేయాలని తయారీ సంస్థలకు వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు. సంబంధిత సంస్థలకు ఇప్పటికే మత్స్యశాఖ కమిషనర్ ద్వారా నోటీసులు జారీ చేశామన్నారు. రైతు సంఘాలు, తయారీ సంస్థల ప్రతినిధులతో బుధవారం సమావేశం నిర్వహించనున్నట్లు ఓ ప్రకటనలో తెలిపారు. 'ముడి పదార్థాల ధరలు పెరిగాయని కిలోకు వెనామీ మేతపై రూ.8, టైగర్ రొయ్యల మేతపై రూ.10 చొప్పున పెంచారు. ▶మిగతా 2లో

## రోగులకు సేవలతో మరింత గుర్తింపు పొందాలి

నర్సుల దినోత్సవంలో మంత్రి సత్యకుమార్

అవార్డు గ్రహీతలతో మంత్రి సత్యకుమార్, ఎమ్మెల్యే నసీర్, రాధికారెడ్డి తదితరులు




(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 13)

'కేరళ నర్సులకు ప్రత్యేక గుర్తింపు ఉంది..మన రాష్ట్ర నర్సులు కూడా ఆ స్థాయి సేవలతో మరింత గుర్తింపు పొందాలి' అని రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ పిలుపునిచ్చారు. గుంటూరు ప్రభుత్వ వైద్య కళాశాలలో మంగళవారం జరిగిన అంతర్జాతీయ నర్సుల దినోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ఐదుగురికి ఫ్లోరెన్స్ నైటింగేల్ అవార్డులు ప్రదానం చేశారు. బెస్ట్ నర్స్ రీసెర్చర్‌గా డాక్టర్ బి.వనజకుమారి (ప్రిన్సిపల్ నారాయణ నర్సింగ్ కాలేజ్, నెల్లూరు), బెస్ట్ నర్స్ అడ్మినిస్ట్రేటర్‌గా డాక్టర్ సి.ఆర్.శంషేర్ బేగం (ప్రిన్సిపల్, మిమ్స్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్, విజయనగరం), బెస్ట్ నర్స్ ఎడ్యుకేటర్‌గా డాక్టర్ కె.సుగంధి(లెక్చరర్, ▶మిగతా 2లో

## అనుమతులు రాగానే అమరావతిలో రీజినల్ పోస్టాఫీస్ వ్యవస్థ



(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 13)

అమరావతిలో రీజినల్ పోస్టాఫీస్ వ్యవస్థ నిర్మాణ అంచనా వ్యయం రూ.50 కోట్ల నుంచి రూ.103 కోట్లకు పెరిగినందున క్యాబినెట్ ఆమోదం కోసం పంపినట్లు కేంద్ర కమ్యూనికేషన్లశాఖ సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడించారు. అక్కడినుంచి అనుమతులు వచ్చిన వెంటనే అమరావతిలో నిర్మాణ పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు. కేంద్రమంత్రిగా బాధ్యతలు చేపట్టి రెండేళ్లవుతున్న సందర్భంగా ఈ మధ్యకాలంలో పోస్టల్‌శాఖలో తీసుకువచ్చిన సంస్కరణల ఫలితాల గురించి మంగళవారం ఆయన విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. 'ఈ శాఖ ద్వారా 2024-25లో రూ.13,200 కోట్లుగా ఉన్న ఆదాయాన్ని 2025-26లో రూ.15,300 కోట్లకు పెంచాం. ఒక్క ఏడాదిలోనే రూ.2,100 కోట్ల మేర ఆదాయం పెరిగింది. 2026-27లో రూ.20 వేల కోట్ల ఆదాయం సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. సంప్రదాయ తపాలా బట్వాడాతోపాటు అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, షిప్‌రాకెట్ లాంటి ఈ-మార్కెటింగ్ సంస్థలతో ▶మిగతా 2లో

## ఆయన్ను చూసి నేర్చుకోండి... ప్రధాని మోదీని ఆకాశానికెత్తేసిన నార్వే దినపత్రిక

ప్రధాని మోదీపై ప్రశంసలు కురిపించిన నార్వే ప్రముఖ వార్తాపత్రిక

ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ ఉన్న నేతగా మోదీని అభివర్ణన

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, మే 13)

భారత ప్రధాని నరేంద్ర మోదీపై నార్వేకు చెందిన ప్రముఖ ఆర్థిక దినపత్రిక 'డాగెన్స్ నారింగ్స్‌లివ్' (డీఎన్) ప్రశంసల వర్షం కురిపించింది. మోదీని "ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ కలిగిన రాజకీయ నాయకుడు" అని అభివర్ణించిన ఆ పత్రిక, నార్డిక్ దేశాల ప్రధానులు ఆయన నుంచి ఎంతో నేర్చుకోవాలని సూచిస్తూ ఒక ప్రత్యేక కథనాన్ని ప్రచురించింది. మే 18న ప్రధాని మోదీ నార్వే పర్యటనకు రానున్న నేపథ్యంలో ఈ కథనం వెలువడటం ప్రాధాన్యం సంతరించుకుంది.



నార్డిక్ దేశాల ప్రధానులకు ▶మిగతా 2లో

## రాష్ట్రాన్ని ప్రపంచ పర్యాటక గమ్యస్థానంగా మార్చాలనేదే లక్ష్యం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 13)

రాష్ట్రాన్ని 2029 నాటికి ప్రపంచ పర్యాటక గమ్యస్థానంగా మార్చాలనే లక్ష్యంతో పని చేస్తున్నట్లు పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. బాపట్ల జిల్లా సూర్యలంక బీచ్‌లో సాహస క్రీడలను మంత్రి అనగాని సత్యప్రసాద్‌తో కలిసి మంగళవారం ఆయన ప్రారంభించారు. జిల్లా పర్యాటక లోగో బ్రాండ్ 'బే ఆఫ్ బాపట్ల'ను ఆవిష్కరించారు. స్వదేశీ దర్శన్ 2.0 నిధులు రూ.97.52 కోట్లతో చేపట్టిన బీచ్ ప్రాజెక్టు పనులు పరిశీలించారు. దుర్గేష్ మాట్లాడుతూ.. 'పర్యాటక రంగంలో ఏడాదిన్నరలో రూ.20 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. సూర్యలంకలో ఐదు నక్షత్రాల హోటళ్లు, రిసార్టుల నిర్మాణానికి నాలుగు ఆతిథ్యరంగ సంస్థలకు భూములు కేటాయించాం. అందమైన బీచ్‌లు ఉన్న ఈ ప్రాంతంలో సినిమాల చిత్రీకరణ చేపట్టేలా ప్రోత్సహిస్తాం' అని చెప్పారు. స్వదేశీదర్శన్ నిధులతో చేపట్టిన కట్టడాల ఆకృతుల్లోని లోపాలను సరిదిద్దాలని అధికారులను ఆదేశించారు. సత్యప్రసాద్ మాట్లాడుతూ.. సూర్యలంకలో రూ.15 కోట్లతో త్వరలో హెలిపోర్టు నిర్మించి పర్యాటకులకు హెలిరైడ్ సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ, ఏపీటీడీసీ ఛైర్మన్ నూకసాని బాలాజీ, కలెక్టర్ వినోద్‌కుమార్, ఎస్పీ ఉమామహేశ్వర్ పాల్గొన్నారు.

# ఇది కొత్త రియాలిటీ... దీన్ని ప్రోత్సహిద్దాం

అమరావతిలోని నిడమర్రులో బుధవారం బొల్లినేని ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్కిల్, ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (బైసర్) శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ప్రధాని సూచనల మేరకు పెట్రోల్, డీజిల్ వినియోగాన్ని తగ్గించడం ద్వారా విలువైన విదేశీ మారకద్రవ్యాన్ని ఆదా చేయవచ్చని చంద్రబాబు అన్నారు. “దేశం మొత్తం దుబారాను తగ్గించాలి. పెద్ద పెద్ద కాన్వాయ్ వాహనాల్లో వెళ్లడం ఒక ఫ్యాషన్‌గా మారింది. ప్రజాప్రతినిధులు కాన్వాయ్ వాహనాల సంఖ్య తగ్గించి ఆదర్శంగా నిలవాలి. భద్రతను కూడా కుదించుకోవాలి” అని ఆయన హితవు పలికారు.

విదేశీ పర్యటనలు తగ్గించుకోవాలని, బంగారం కొనుగోళ్లపై కూడా ప్రజలు ఆలోచించాలని సూచించారు. మన దేశంలో, రాష్ట్రంలో అద్భుతమైన పర్యాటక ప్రాంతాలున్నాయని, విదేశాలకు బదులు స్వదేశీ పర్యాటకానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అరకు, పాపికొండలు, గండికోట వంటి ప్రదేశాలు ఎంతో అందమైనవని, సూర్యలంకను గోవాను మించిన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. “నా దేశం – నా బాధ్యత” అనే స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని కోరారు.

### అమరావతికి వైద్య, విద్య హబ్ గుర్తింపు

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికలను వివరించారు. పరిశ్రమల ఏర్పాటుకు అనుమతులన్నీ ఆటోపైలట్ మోడ్‌లో ఇచ్చే బాధ్యత తమదని, పారిశ్రామికవేత్తలు వేగంగా నిర్మాణాలు పూర్తిచేసి కార్యకలాపాలు ప్రారంభించాలని కోరారు. విద్య, వైద్య రంగాల్లో ఆంధ్రప్రదేశ్ తిరుగులేని శక్తిగా ఎదగాలని ఆకాంక్షించారు. “ప్రపంచంలోని ప్రతి ముగ్గురు వైద్యులు, నర్సులు, పారామెడికల్ సిబ్బందిలో ఒకరు అమరావతి నుంచే తయారుకావాలి,” అని ఆయన తన లక్ష్యాన్ని స్పష్టం చేశారు. బైసర్, కిమ్స్ సంస్థలు ఈ లక్ష్య సాధనకు దోహదపడతాయన్నారు. 500 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, 250 మెడికల్ సీట్లు, నైపుణ్యాభివృద్ధి ద్వారా లక్ష మందికి ఉపాధి కల్పించేలా ఈ సంస్థలు విస్తరించనున్నాయని తెలిపారు. వచ్చే ఏడాది ఇదే రోజున కిమ్స్ ఆసుపత్రి ప్రారంభం కావాలని ఆకాంక్షించారు.

### క్వాంటమ్ వ్యాలీతో కొత్త శకం

అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ రాబోతోందని, ఇది దేశంలోనే ఒక నూతన అధ్యాయమని చంద్రబాబు అన్నారు. “ఈ ఏడాది డిసెంబర్ నాటికి మన దేశంలోనే మొదటి క్వాంటమ్ కంప్యూటర్‌కు ఏపీ చిరునామాగా మారుతుంది. రెండేళ్లలో అమరావతి నుంచి ప్రపంచానికి క్వాంటమ్ కంప్యూటర్లు సరఫరా చేస్తాం” అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ వంటి సంస్థలు ఇప్పటికే పనులు ప్రారంభించాయని తెలిపారు. గూగుల్ డేటా సెంటర్, ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ వంటి భారీ ప్రాజెక్టులతో రాష్ట్ర యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో రాష్ట్రం విధ్వంసానికి గురైందని, తన జీవితంలో అలాంటి అరాచక పాలనను చూడలేదని విమర్శించారు. తన ప్రభుత్వ లక్ష్యం పిల్లల భవిష్యత్తు, యువతకు ఉద్యోగాలేనని స్పష్టం చేశారు.గత పాలకులు ప్రజలపై రూ.32 వేల కోట్ల విద్యుత్ భారం మోపారని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చార్జీలు పెంచలేదని, భవిష్యత్తులో కూడా పెంచబోమని హామీ ఇచ్చారు. గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహిస్తూ ప్రతి ఇంటిపై సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించి బడ్జెట్‌లో వైద్య రంగానికి రూ.20 వేల కోట్లు కేటాయించామని గుర్తుచేశారు. అమరావతిని విశ్వనగరంగా తీర్చిదిద్దేందుకు 190 కిలోమీటర్ల ఔటర్ రింగ్ రోడ్డు నిర్మిస్తామని, విశాఖను కూడా అదే స్థాయిలో అభివృద్ధి చేస్తామని తెలిపారు. రాయలసీమను హార్టికల్చర్, టెక్నాలజీ హబ్‌గా మారుస్తామని, 23 నెలల్లో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించి 24 లక్షల ఉద్యోగాలు సృష్టించే లక్ష్యంతో పనిచేస్తున్నామని చంద్రబాబు వివరించారు.

# బలపరీక్షలో నెగ్గిన విజయ్ సర్కార్

తీవ్ర ఆరోపణలు చేశారు. తమ ఎమ్మెల్యేలకు ఆయన డబ్బులు ఆఫర్ చేశారని ఆరోపించారు. బలపరీక్షకు ముందు తమ పార్టీ ఎమ్మెల్యేలను సీఎం కలవడం సమంజసం కాదని పేర్కొన్నారు. అన్నాడీఎంకే పార్టీ ఐక్యంగానే ఉందని.. తమ ఎమ్మెల్యేలంతా విజయ్‌కు వ్యతిరేకంగా ఓటేస్తారని పళనిస్వామి తెలిపారు. అయితే, ఈ వ్యాఖ్యలను అన్నాడీఎంకే రెబల్ వర్గం ఎమ్మెల్యేలు ఖండించారు. తామంతా విజయ్‌కే మద్దతిస్తామని రెబల్ వర్గం నేత వేలుమణి స్పష్టంచేశారు.

### రీల్ ప్రభుత్వం: ఉదయనిధి స్టాలిన్

ఇక చర్చలో డీఎంకే ఎమ్మెల్యే ఉదయనిధి స్టాలిన్ మాట్లాడుతూ విజయ్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. “ఈ రాష్ట్రానికి రియల్ ప్రభుత్వం కావాలి. రీల్ ప్రభుత్వం కాదు. టీవీకే ప్రభుత్వానికి మెజార్టీ లేదు. మా కూటమిలోని పార్టీలు ఇప్పుడు మద్దతివ్వడం వల్లే విజయ్ గట్టెక్కగలుగుతున్నారు. ప్రభుత్వ ఏర్పాటు కోసం ఎమ్మెల్యేల కొనుగోళ్లకు పాల్పడ్డారు. దీనివల్ల రాష్ట్ర ప్రతిష్ట దెబ్బతింటోంది” అని ఉదయనిధి విమర్శించారు. అనంతరం బలపరీక్ష ఓటింగ్‌లో తాము పాల్గొనబోమంటూ సభ నుంచి డీఎంకే సభ్యులు వాకౌట్ చేశారు.

### హామీలన్నీ నెరవేరుస్తాం: విజయ్

చివర్లో విజయ్ మాట్లాడారు. తమ ప్రభుత్వ ఏర్పాటుకు మద్దతిచ్చిన పార్టీలకు మరోసారి కృతజ్ఞతలు తెలియజేశారు. “మా ప్రభుత్వం ఐదేళ్ల పాటు ఉంటుంది. లౌకిక విధానాన్ని అవలంబిస్తూ పాలన సాగిస్తాం. గత ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తాం. మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టిసారిస్తాం. అందరికీ సామాజిక న్యాయాన్ని అందించే బాధ్యత మాది” అని విజయ్ పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా ఓఎస్డీ

## మొదటిపేజీ తరువాయి

నియామకంపై వచ్చిన విమర్శలపై స్పందిస్తూ.. దాన్ని పునఃసమీక్షిస్తామని తెలిపారు. ముఖ్యమంత్రికి ప్రత్యేక విధుల అధికారి (రాజకీయం)గా రిక్కి రాధన్ పండిట్ వెట్రివేల్‌ను నియమించడంపై పలు పార్టీల నుంచి వ్యతిరేకత ఎదురైంది.

234 శాసనసభ స్థానాలున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే పార్టీ 108 స్థానాల్లో గెలుపొందింది. ఇందులో విజయ్ రెండుచోట్ల పోటీ చేశారు. డీఎంకే 59, అన్నాడీఎంకే 47 చోట్ల గెలుపొందింది. కాంగ్రెస్ 5, పీఎంకే 4, ఐయూఎంఎల్ 2, సీపీఐ 2, వీసీకే 2, సీపీఎం 2, భాజపా 1, డీఎండీకే 1, ఏఎంఎంకే 1 చోట విజయం సాధించాయి.

# రైతులకు గుడ్ న్యూస్.. పంటల మద్దతు ధరను పెంచుతూ కేంద్రం నిర్ణయం

చేయడమే లక్ష్యంగా, ఖరీఫ్ పంటల కనీస మద్దతు ధరను ప్రభుత్వం పెంచింది. పెట్టుబడి ఖర్చుపై 50 శాతం అదనంగా కలిపి కొత్త ధరలను ఖరారు చేశారు. వరి క్వింటాల్‌కు రూ. 2,441 గా నిర్ణయించారు. గ్రేడ్–ఏ వరి క్వింటాల్‌కు రూ. 2,461 గా మద్దతు ధరను ఖరారు చేశారు. ఈ ఖరీఫ్ సీజన్ మద్దతు ధర కోసం కేంద్రం ఏకంగా రూ. 2.6 లక్షల కోట్లను కేటాయించడం విశేషం.వ్యవసాయంతో పాటు రవాణా, ఇంధన రంగాలకు కూడా కేంద్ర కేబినెట్ పెద్దపీట వేసింది. మహారాష్ట్రలోని నాగ్‌పూర్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అప్‌గ్రేడ్ చేసేందుకు ఆమోదం తెలిపారు. ఇంధన భద్రత కోసం ఈ పథకానికి రూ. 37,500 కోట్లు కేటాయించారు. సర్కేజీ – ధోలేరా మధ్య సెమీ హై స్పీడ్ డబుల్ రైల్వే లైన్ నిర్మాణం కోసం రూ. 20,065 కోట్లు మంజూరు చేస్తూ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.

# అమెరికా 51వ రాష్ట్రంగా వెనెజువెలా... ట్రంప్ పోస్టుతో దుమారం

వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోను అమెరికా నిర్బంధించిన సమయంలో ఆయన నైట్ ట్రాక్ సూట్‌ను ధరించారు. ఆ సూట్‌ను పోలిన ట్రాక్ సూట్‌ను ధరించి, ఎయిర్ ఫోర్స్ వన్‌లో విమానంలో అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో ప్రయాణిస్తున్నట్లు కూడా ఈ పోస్టు ఉంది.డొనాల్డ్ ట్రంప్ చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో సమావేశమయ్యేందుకు చైనాకు వెళ్లనున్న సమయంలో, సామాజిక మాధ్యమంలో ఈ పోస్టు పెట్టడం చర్చకు దారి తీసింది. వైట్ హౌస్ కూడా ఈ ఫొటోలను తన ఎక్స్ ఖాతాలో విడుదల చేసింది. వెనెజువెలాను తమ దేశంలోని కొత్త రాష్ట్రంగా పరిగణించాలని భావిస్తున్నట్లు ఇటీవల ఫాక్స్ న్యూస్‌తో ట్రంప్ పేర్కొన్నారు.

# స్థాయి మరిచి ప్రధానిపై విమర్శలా?

పేర్ని నాని అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని హితవు పలికారు. సమావేశంలో భాజపా కృష్ణా జిల్లా ఇన్‌ఛార్జి అధ్యక్షుడు కూనపురెడ్డి శ్రీనివాస్, నాయకులు పంతం గజేంద్రరావు పాల్గొన్నారు.

### పేర్ని నానీ.. నోటిని అదుపులో పెట్టుకోవాలి: భాజపా నేతల ధ్వజం

ఈనాడు, అమరావతి: ప్రధాని నరేంద్ర మోదీపై మాజీ మంత్రి పేర్ని నాని చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని పలువురు భాజపా నేతలు డిమాండ్ చేశారు. ప్రధాని భద్రతపై కనీస అవగాహన లేకుండా వైకాపా నాయకులు వ్యాఖ్యానించడం తగదని భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధి సాదినేని యామిని శర్మ అన్నారు. ప్రధానిపై పేర్ని నాని తన మాటల్ని అదుపులో పెట్టుకోవాలన్నారు. దేశ ప్రజల్లో ఆర్థిక క్రమశిక్షణ, పొదుపు, భవిష్యత్తు భద్రతపై అవగాహన పెంచేందుకు ప్రధాని మోదీ సూచనలు చేస్తే వైకాపా నాయకులు వ్యక్తిగత విమర్శలతో అవమానించడం దారుణమని భాజపా రాష్ట్ర ప్రధాన అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాశ్ నారాయణ విమర్శించారు. ప్రధానిపై వైకాపా నాయకుల వ్యాఖ్యలకు జగన్ క్షమాపణ చెప్పాలని భాజపా ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు పనతల సురేశ్ డిమాండ్ చేశారు. 20 సూత్రాల కార్యక్రమాల అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్ మాట్లాడుతూ తల్లి, పిల్ల కాంగ్రెస్‌లకు దేశ ప్రయోజనాలు పట్టవని, అవినీతి, అరాచకాలతో దేశ ఆర్థిక వ్యవస్థను నాశనం చేయడమే ఆ పార్టీల ధ్యేయమని విమర్శించారు.

# అమరావతిలో భారీ మెడికల్ ప్రాజెక్టు.. బొల్లినేని కాలేజీకి సీఎం చంద్రబాబు శంకుస్థాపన

జతకట్టి పార్సిల్ సర్వీసులను విస్తృతం చేయబోతున్నాం. పోస్టాఫీసుకు వెళ్లే అవసరం లేకుండానే పోస్టల్ బ్యాంక్ సేవలు, ఇన్సూరెన్స్ సేవలను ఆన్‌లైన్‌లోనే పొందే కొత్త వ్యవస్థను తీసుకొస్తున్నాం. నాలుగైదు నెలల్లో ఇవి అందుబాటులోకి వస్తాయి. బ్యాంకులకంటే మావద్దే వడ్డీరేట్లు ఎక్కువ ఉన్నందున ప్రజలను ఆకర్షించడానికి విస్తృత అవకాశాలున్నాయి. ఇప్పటివరకూ ఈ విభాగంలో యూపీఐ పేమెంట్ విధానం లేకపోవడంవల్ల ఖాతాదారులు ప్రత్యక్షంగా పోస్టాఫీసుకు వచ్చి లావాదేవీలు జరపాల్సివస్తోంది. ఈ వ్యవస్థను పూర్తిగా డిజిటలైజ్ చేసి.. యూపీఐ, ఆన్‌లైన్‌లోకి తీసుకొస్తాం’ అని మంత్రి తెలిపారు.

# రొయ్యల మేత ధరల పెంపు అసమంజసం

సాగు వ్యయం పెరిగి తీవ్ర ఇబ్బందులు పడుతున్న రైతులపై ఇది మరింత భారం మోపుతుంది. రైతులతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని మత్స్యశాఖ కమిషనర్ చెప్పినా.. తయారీ సంస్థలు ధరల్ని పెంచాయి. ఇది సమంజసం కాదు’ అని పేర్కొన్నారు.

# రోగులకు సేవలతో మరింత గుర్తింపు పొందాలి

గవర్నమెంట్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్, మచిలీపట్నం), బెస్ట్ నర్సింగ్ సర్వీసెస్‌గా ఎస్.చిన్నమ్మి (హెడ్ నర్స్, సీహెచ్‌సీ, బుడితి, శ్రీకాకుళం జిల్లా), ఏఎన్ఎం కేటగిరీలో కె.సావిత్రి (ఎన్ఎన్ఎం, పీహెచ్‌సి, చుక్కలూరు, అనంతపురం జిల్లా)కు అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ ‘విదేశాల్లో ఉద్యోగాల కోసం నర్సులకు సదరు భాషల్లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం’ అని తెలిపారు. కార్యక్రమంలో వైద్య విద్య డైరెక్టర్ (ఎఫ్ఏసీ)డాక్టర్ రాధికారెడ్డి, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహ్మద్ నసీర్, ఏపీ నర్సెస్ అండ్ మిడ్ వైవ్స్ కౌన్సెల్ రిజిస్ట్రార్ డాక్టర్ సుశీల, గుంటూరు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.ఎస్.వి.రమణ, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ సుందరాచారి పాల్గొన్నారు.

# ఆయన్ను చూసి నేర్చుకోండి... ప్రధాని మోదీని ఆకాశానికెత్తేసిన నార్వే దినపత్రిక

కనీసం 30 శాతం ప్రజామోదం కూడా దక్కడం లేదని, కానీ మోదీకి సుమారు 70 శాతం ప్రజామోదం ఉందని ఆ కథనం పేర్కొంది. “ఏ పెద్ద దేశంలోనూ ఏ నాయకుడికీ స్వదేశంలో మోదీ అంతటి జనాదరణ లేదు. ఆయన మళ్లీ పోటీ చేస్తే కచ్చితంగా గెలుస్తారు. ఇది యూరప్ నేతలకు అందని కల” అని వ్యాఖ్యానించింది. మోదీ విజయం వెనుక వేగవంతమైన ఆర్థికాభివృద్ధి, బలమైన భావజాలం, ప్రపంచంలోనే అత్యంత పటిష్టమైన రాజకీయ పార్టీ, ఆయన స్ఫూర్తిదాయక జీవిత ప్రస్థానం ఉన్నాయని విశ్లేషించింది.

సాధారణ కుటుంబం నుంచి వచ్చి, ఉన్నతస్థాయికి ఎదిగిన మోదీ ప్రస్థానం అరుదైనదని, ఈ విషయంలో ఆయనను నార్వే మాజీ ప్రధాని ఐనార్ గెర్హార్డ్‌సెన్‌తో పోల్చింది. ప్రస్తుతం భారత ఆర్థిక వ్యవస్థ 7 శాతం వృద్ధితో చైనాను మించి దూసుకెళ్తోందని, 2050 నాటికి ప్రపంచంలో రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని అంచనా వేసింది. పర్యావరణ హిత వృద్ధిలోనూ భారత్ ముందుందని, సౌర, పవన విద్యుత్ ఉత్పత్తిలో మూడో స్థానంలో ఉందని గుర్తుచేసింది.బీజేపీ పాలనలో మత ఘర్షణలు పెరిగాయన్న విమర్శలను కూడా ఈ కథనం తోసిపుచ్చింది. కాంగ్రెస్ హయాంలోనే ఎక్కువ హింసాత్మక ఘటనలు జరిగాయని, పొరుగు దేశాల నుంచి లక్షలాది మంది ముస్లింలు భారత్‌కు వలస వస్తున్నారని, కానీ భారత్ నుంచి వెళ్లడం లేదని పేర్కొంది. నియమాల ఆధారిత ప్రపంచం కోసం నార్వేకు భారత్ వంటి మిత్రదేశాలు అవసరమని, భారత్‌కు నీతులు చెప్పడం మాని, ఆ దేశం నుంచి నేర్చుకోవడానికి సిద్ధంగా ఉండాలని ఆ పత్రిక తన కథనాన్ని ముగించింది.

# సైబర్ నేరాలపై చంద్రబాబు ఉక్కుపాదం.. కట్టడికి ప్రత్యేక యాక్షన్ ప్లాన్

రాష్ట్రంలో సైబర్ నేరాల తీవ్రత, వాటిని అరికట్టేందుకు తీసుకుంటున్న చర్యలపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు రాష్ట్రంలోని సైబర్ నేరాల పరిస్థితిని ముఖ్యమంత్రికి వివరించారు. రాష్ట్రంలో సైబర్, ఆర్థిక నేరాలకు సంబంధించి ‘1930’ టోల్ ఫ్రీ నెంబర్‌కు బాధితుల నుంచి ఏకంగా 9.29 లక్షల ఫిర్యాదులు అందాయని, ఇది సమస్య తీవ్రతకు అద్దం పడుతోందని తెలిపారు. ఇప్పటివరకు బాధితులు సుమారు రూ.652 కోట్ల మేర నగదును కోల్పోయారని అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు.

ప్రస్తుతం పెట్టుబడుల పేరుతో జరుగుతున్న మోసాలే (ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్స్) అతిపెద్ద ఆర్థిక నేరంగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. వీటితో పాటు ఫిషింగ్, విషింగ్, క్రెడిట్/డెబిట్ కార్డు మోసాలు, ఆన్‌లైన్ లోన్ ఫ్రాడ్స్, ‘డిజిటల్ అరెస్ట్’ వంటి కొత్త తరహా మోసాలతో ప్రజలు నిలువునా దోపిడీకి గురవుతున్నారని వివరించారు.

అయితే, సీఐడీ సైబర్ క్రైమ్ విభాగం, బ్యాంకర్లతో కలిసి సమర్థవంతంగా పనిచేస్తూ రూ.116 కోట్లకు పైగా మొత్తాన్ని నేరగాళ్ల ఖాతాల్లోకి వెళ్లకుండా నిలువరించగలిగామని అధికారులు చెప్పడం కొంత ఊరటనిచ్చింది. ‘గోల్డెన్ అవర్’లో తక్షణమే స్పందించడం ద్వారా ఇది సాధ్యమైందని తెలిపారు.

దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, సైబర్ నేరగాళ్ల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలంటే పోలీస్ యంత్రాంగం, బ్యాంకర్ల మధ్య మరింత దృఢమైన సమన్వయం అవసరమని స్పష్టం చేశారు. ఇతరుల బ్యాంకు ఖాతాలను నేరగాళ్లు దుర్వినియోగం చేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, ఇందుకోసం ఒక సమగ్ర ‘ఏపీ సైబర్ పాలసీ’ని రూపొందించాలని దిశానిర్దేశం చేశారు.

రాష్ట్ర స్థాయిలో సీఐడీ ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ యూనిట్ పనిచేస్తోందని అధికారులు తెలిపారు. ఇప్పటికే విజయవాడ, విశాఖపట్నం, తిరుపతిలలో ప్రత్యేక సైబర్ పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేశామని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సమీక్షలో హోంశాఖ కార్యదర్శి కుమార్ విశ్వజిత్, సీఐడీ చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్, ఏపీ ఫోరెన్సిక్స్ సలహాదారు కేపీసీ గాంధీ, ఐటీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్, వివిధ బ్యాంకుల ఉన్నతాధికారులు పాలుపంచుకుని తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

# 1980 పూర్వ విద్యార్థులను అభినందించిన కలెక్టర్ ఎం విజయ సునీత




(షణ్ముఖ వెలుగు, పొదిలి, మే 13)

పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుకున్న 1980 పూర్వ విద్యార్థులను మార్కాపురం జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు డైనింగ్ హాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ప్రధానోపాధ్యాయురాలు 1980 పదవ తరగతి పూర్వ విద్యార్థులను కోరారు. తక్షణమే పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలకు డైనింగ్ హాల్ కట్టిస్తామని హామీ ఇచ్చారు. బుధవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీకు వచ్చిన మార్కాపురం జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీతను పూర్వ విద్యార్థులు ముల్లా షరీఫ్, షేక్ జిలాని భాష, ముల్లా ఖాదరవలీ, ముల్లా జాఫర్, ఖాదర్ బాషా, సందాని, జాఫర్, జిలానిలు మర్యాదపూర్వకంగా కలిసి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో త్వరలో ఏర్పాటు చేయనున్న డైనింగ్ హాల్ శంకుస్థాపన కార్యక్రమానికి రావాలని ఆహ్వానించారు. స్పందించిన జిల్లా కలెక్టర్ డైనింగ్ హాల్ శంకుస్థాపన కార్యక్రమానికి తప్పక విచ్చేస్తానని హామీ ఇచ్చారు.

# మహిళా భద్రత అవగాహన కార్యక్రమం

(షణ్ముఖ వెలుగు, కారంచేడు, మే 13)

మహిళల భద్రతకు బాపట్ల జిల్లా పోలీసులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని, ఆపదలో ఉన్న వారికి తక్షణ సహాయం అందించడానికి శక్తి టీమ్స్ నిరంతరం అందుబాటులో ఉంటాయని కారంచేడు ఎస్సై ఖాదర్ బాషా అన్నారు. బుధవారం కారంచేడు మండలం రామానాయుడు కళ్యాణ మండపం నందు మహిళలు, బాలికలు తమ రక్షణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వారి భద్రత కొరకు రూపొందించిన చట్టాలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా పోలీస్ అధికారులు, శక్తి బృందలు విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కారంచేడు ఎస్ఐ మాట్లాడుతూ మహిళలు, బాలికలు నిత్యం ఎదుర్కొనే సమస్యలు, వేధింపుల నివారణకు పాటించాల్సిన మెళకువలను వివరించారు. ముఖ్యంగా ఆపద సమయాల్లో పోలీస్ శాఖ అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ అందిపుచ్చుకోవాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో ‘శక్తి యాప్’, ‘డయల్ 112’ సేవలను ఎలా వినియోగించుకోవాలో ప్రత్యక్షంగా వివరించారు. సోషల్ మీడియా ద్వారా పొంచి ఉన్న ముప్పులు, సైబర్ మోసాల పట్ల మహిళలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తుల గురించి సమాచారం తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సఖి టీం సభ్యురాలు ఉషారాణి, చీరాల శక్తి టీం కానిస్టేబుల్ కె. సుబ్బారావులు పాల్గొని మహిళలకు భద్రతా పరమైన సూచనలు చేశారు. న్యాయవాది శిరీష మహిళలకు ఉన్న చట్టపరమైన హక్కుల గురించి వివరించారు. ఈ కార్యక్రమాల పట్ల స్థానిక మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక అంగన్వాడీ కార్యకర్తలు, ఆయా అంగన్వాడీ సీఈపిలు, ఆశా వర్కర్లు, గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రపంచ తెలుగు రచయితల మహాసభలకు జేవివి గయాజ్‌కు ఆహ్వానం

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, మే 13)



శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో రాజమండ్రిలో జూన్ 6వ తేదీ 7వ తేదీలలో ప్రపంచ తెలుగు రచయితల మహాసభలో ఎంతో ఘనంగా జరగనున్నాయి. ఈ కార్యక్రమానికి సుమారు 500 మందికి పైగా పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు కనిగిరికి చెందిన ప్రముఖ కవి సినీ నటుడు, సామాజిక కార్యకర్త, తెలుగుదేశం పార్టీ కనిగిరి నియోజకవర్గ సాంస్కృతిక భాగం అధ్యక్షుడు షేక్ గయాజ్ భాషాకు ఆహ్వానం అందింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాహిత్య కార్యక్రమంలో పాల్గొంటున్నారని ఈ అవకాశం ఇచ్చినటువంటి శ్రీశ్రీ కళావేదిక వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రపంచం నలుమూలల నుంచి ఎంతో మంది భాషాభిమానులు, సాహిత్యాభిలాషులు పాల్గొంటున్నట్టు ఆయన తెలియజేశారు. 6, 7వ తేదీ రెండు రోజుల పాటు జరగనున్న ఈ అద్భుతమైన కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఇచ్చినందుకు ఆయన ఆనందం వ్యక్తం చేశారు.


ప్రకాశం

మార్కాపురం

బాపట్ల

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
14.05.26 గురువారం


# 21 నుంచి ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

### 22,870 మంది విద్యార్థుల దరఖాస్తు
### తొలిసారి సెకండ్ ఇయర్ వారికి కూడా ఇంప్రూవ్మెంట్ పరీక్షలు రాసే అవకాశం
### పకడ్బందీగా ఏర్పాట్లకు కలెక్టర్ ఆదేశం



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, మే 13)**

ఈ నెల 21వ తేదీ నుంచి జూన్ 4వ తేదీ వరకు జరిగే ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లి మెంటరీ పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు స్పష్టం చేశారు. పరీక్షల నిర్వహణకు తీసుకోవలసిన చర్యలపై బుధవారం ప్రకాశం భవనంలో ఆయన అధ్యక్షతన హైపవర్ కమిటీ సమావేశం జరిగింది. ఆర్ఐఓ కె ఆంజనేయులు మాట్లాడుతూ ఈ పరీక్షలకు జనరల్ కేటగిరీలో మొదటి సంవత్సరం విద్యార్థులు 13,480 మంది, రెండవ సంవత్సర విద్యార్థులు 7712 మంది హాజరు కానున్నట్లు తెలిపారు. మొదటి ఏడాది ఒకేషనల్ విద్యార్థులు 892 మంది, రెండవ ఏడాది విద్యార్థులు 786 మంది పరీక్షలు రాయబోతున్నట్లు చెప్పారు. మొత్తంగా ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 22,870 మంది పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. గత ఏడాది వరకు ఇంటర్ మొదటి ఏడాది విద్యార్థులకు మాత్రమే ఇంప్రూవ్మెంట్ పరీక్షలు రాసే అవకాశం ఉందని, ఈసారి రెండో ఏడాది విద్యార్థులకు కూడా ఇంప్రూవ్మెంట్ పరీక్షలు రాసే అవకాశాన్ని బోర్డు కల్పించినట్లు ఆయన వివరించారు. ఈ నేపథ్యంలో అడ్వాన్సుడు సప్లిమెంటరీ పరీక్షలు రాసే విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగినట్లు తెలిపారు. విద్యార్థులకు అవసరమైన సహాయం చేసేందుకు, అనుమానాలను నివృత్తి చేసేందుకు తన కార్యాలయంలో ఈ నెల 15వ తేదీ నుంచి 24 గంటలూ పనిచేసేలా 08592 - 281275 నంబరుతో కంట్రోల్ రూమును ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ... సప్లిమెంటరీ పరీక్షలే కదా అని తేలికగా తీసుకోవద్దని, నిబంధనల మేరకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లో వైద్య శిబిరం, తాగునీటి సదుపాయం, నిరంతర విద్యుత్ సరఫరా, విద్యార్థులకు అనుకూలంగా ఆర్టీసీ బస్సుల ఏర్పాటు వంటి చర్యలపై ఇప్పటినుంచే దృష్టి సారించాలని చెప్పారు. పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన భద్రత చర్యలు చేపట్టాలని పోలీసు శాఖను ఆదేశించారు.



4



# జూలై నెలాఖరుకు లక్ష్యం పూర్తి చేయాలి

### పీఎం సూర్య ఘర్ సోలార్ ప్యానళ్ల ఏర్పాటుపై జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత ఆదేశం

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, మే 13)**

జిల్లాలో పీఎం సూర్య ఘర్ సోలార్ ప్యానళ్ల ఏర్పాటు లక్ష్యాన్ని జూలై 30 వ తేది లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత విద్యుత్‌శాఖ అధికారులు, ఏజెన్సీ సిబ్బందిని ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లో పీఎం సూర్య ఘర్ లక్ష్యాలపై వారితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ పథకంపై గ్రామాలు, పట్టణాల్లో విస్తృత ప్రచారం చేయాలన్నారు. మెటీరియల్, కావలసినంత సిబ్బందిని ఏర్పాటు చేసుకొని లక్ష్యానికి అనుగుణంగా కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. టార్గెట్లు పూర్తి చేయని ఏజెన్సీలను బ్లాక్ లిస్టులో పెడతామని కలెక్టర్ హెచ్చరించారు. సోలార్ ఏర్పాటు వల్ల ఉపయోగాలు, ప్రాముఖ్యతను తెలియజేసేందుకు ఇంటింటి ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగులు ఈ పథకాన్ని ఉపయోగించుకునే విధంగా చూడాలన్నారు. జనరల్ కేటగిరిలో ఈ లక్ష్యం జిల్లాలో 3వేలు ఉండగా ఇప్పటికీ 169 మాత్రమే పూర్తి చేయడంపై ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా ఎస్సీ ఎస్టీలకు రెండు కిలో వాట్ల సామర్థ్యంతోఉచితంగా ఏర్పాటు చేసే సోలార్ ప్యానళ్ల ఏర్పాటు లక్ష్యం 12,342 ఉండగా ఇప్పటికీ 1810 మాత్రమే పూర్తి చేయటం ఏంటని వారిని ప్రశ్నించారు. ఇప్పటికైనా నిర్లక్ష్యం వీడి త్వరితగతిన లక్ష్యాన్ని చేరుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ఈ కె వెంకటేశ్వర్లు, మార్కాపురం, కనిగిరి ఈఈలు నాగేశ్వరరావు, ఉమాకాంత్, ఏడీలు షియా నాయక్, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# 100 శాతం ఉత్తీర్ణతే లక్ష్యసాధనగా కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ విజయ సునీత

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, మే 13)**



పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షల్లో విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయులు, విద్యార్థులు పట్టుదల తో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ పొదిలి పట్టణంలోని జడ్పీ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలతో పాటు ఉప్పలపాడు పాఠశాలల్లో పదవ తరగతి ఫెయిలై శిక్షణ పొందుతున్న విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయులు బాధ్యత తీసుకో వాలన్నారు. సమయం 12 రోజుల్లో ఉన్నందున తగిన ప్రణాళికతో ముందుకు సాగి అనుకున్న ఫలితాలు సాధించాలన్నారు. అనంతరం తలమళ్ళ గ్రామంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో నిర్వహించిన ‘ నేను బడికి పోతా ’ కార్యక్రమ ర్యాలీలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏడు మంది ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. అనంతరం పొదిలి తహసీల్దార్ కార్యాల యానికి వెళ్లి రికార్డులు పరిశీలించి పలు విషయాలను సిబ్బంది అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ సునీతను షణ్ముఖ వెలుగు దినపత్రిక ప్రతినిధి ప్రయివేటు పాఠశాలల్లో నిరుపేద విద్యార్థులకు 25 శాతం రిజర్వేషన్ ప్రక్రియలో జరుగుతున్న లోపాలను తెలియజేశారు. స్పందించిన కలెక్టర్ ఇంకా మార్కాపురం జిల్లాకు కోడ్ నెంబర్ రాకపోవడంతో (తరువాయి 4లో...)

# జలధార – జలహారతి పనులను వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ పి రాజాబాబు



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, మే 13)**

‘జలధార – జలహారతి’ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అధికారులను ఆదేశించారు.




బుధవారం ప్రకాశం భవనం నుంచి మండల స్థాయి అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జలధార – జల హారతి, జల సురక్ష మిషన్, ఘన వ్యర్థాల నిర్వహణపై ఆయన దిశా నిర్దేశం చేశారు. ‘ జలధార – జల హారతి ’ కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే గుర్తించిన పనులలో వేగం పెంచాలని చెప్పారు. చెరువులలో ముళ్ళ చెట్ల తొలగింపు, పూడిక తీత, గట్లు బలోపేతం వంటి పనులలో పురోగతి ఉండాలన్నారు. మరో 75 రోజులు మాత్రమే ఉన్నందున స్థానిక ప్రజలను భాగస్వాములను చేసి ఈ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ‘ జల సురక్ష మిషన్ ’ కార్యక్రమంలో భాగంగా మంచినీటి ట్యాంకుల శుద్ధీకరణ, మంచినీటి నాణ్యత పరీక్షల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదన్నారు. ట్యాంక్ నుంచి నీళ్లు వచ్చే పైపు లైను ప్రారంభం, చివరి పాయింట్ అయిన కుళాయిల వద్ద కూడా నీటి నాణ్యతను పరీక్షించాలని ఆదేశించారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న నీటిలోని ఖనిజాల విలువ గురించి ప్రజలకు అవగాహన కల్పించి ఆ నీటినే తాగేలా వారిలో విశ్వాసం పెంపొందించాలన్నారు. ప్రతినెలా ఒకటవ తేదీ, 16వ తేదీన మంచినీటి ట్యాంకులను విధిగా శుభ్రం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. స్వచ్ఛభారత్ మిషన్ కార్యక్రమంలో భాగంగా ఘన వ్యర్థాల నిర్వహణకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని చెప్పారు. పారిశుద్ధ్య నిర్వహణ విషయంలో జిల్లా అధికార యంత్రాంగం తీసుకుంటున్న చర్యల పట్ల ప్రజల్లో సానుకూల దృక్పథం ఏర్పడేలా దృష్టి సారించాలని, ప్రజలను కూడా వివిధ అవగాహన కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలని చెప్పారు. సూర్యఘర్ పథకంలో భాగంగా రాయితీ ద్వారా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న సోలార్ విద్యుత్ వ్యవస్థ గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, ఎస్సీ, ఎస్టీలకు ఇస్తున్న ప్రయోజనాలు ఆయ వర్గాల ప్రజలు విరివిగా పొందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వ్యవసాయంలో రసాయనాల వినియోగాన్ని తగ్గించి, కంపోస్టు ఎరువు వినియోగాన్ని పెంచేలా అవగాహన కల్పించాలన్నారు.

# భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని వాణిజ్య సముదాయాలు నిర్మించాలి

### జిల్లా కలెక్టర్ పి రాజాబాబు

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, మే 13)**



ఒంగోలు నగర విస్తరణ, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని వాణిజ్య సముదాయాలు నిర్మించేందుకు ప్రణాళికలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు చెప్పారు. నగరంలోని పాత కూరగాయల మార్కెట్, నెల్లూరు బస్టాండ్ సెంటర్లతో పాటు ఇతర ప్రాంతాలలో ఉన్న ఖాళీ స్థలాలలో వాణిజ్య, హోటల్, బ్యాంక్, తదితర రంగాలలో సేవలు అందించేందుకు అవసరమైన భవనాలను నిర్మించేలా ప్రణాళికలపై బుధవారం ప్రకాశం భవనంలో సంబంధిత అధికారులతో ఆయన చర్చించారు. కాగా, ఒంగోలు మాస్టర్ ప్లాన్ ను దృష్టిలో పెట్టుకుని పాత కూరగాయల మార్కెట్ సెంటర్ లోని ఖాళీ స్థలంలో భారీ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించేందుకు రూపొందించిన ప్రణాళికను ఏపీయుఐఏఎంఎల్ ప్రతినిధి విశాల్ ఈ సందర్భంగా కలెక్టరుకు వివరించారు. దీనిపై ఆయన స్పందిస్తూ పలు సూచనలు చేశారు. జిల్లాలో రామాయపట్నం పోర్టు, బిపిసిఎల్, ఇండోసోల్, జిందాల్ పరిశ్రమలు, గ్రానైట్ రంగం ద్వారా అభివృద్ధి మరింత వేగం పుంజుకోనున్నట్లు చెప్పారు. ఆ మేరకు జిల్లా కేంద్రమైన ఒంగోలులో షాపింగ్, ఆతిథ్యరంగాలు కూడా విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఒంగోలు నగరంతోపాటు చుట్టుపక్కల ప్రాంతాలపైనా ఈ దిశగా దృష్టి సారించి ప్రణాళికలు రూపొందించేలా చర్యలు తీసుకోవాలని విశాల్, మున్సిపాలిటీ అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రామ్ భూపాల్ రెడ్డి, మున్సిపల్ ఇంజనీర్ ఐసయ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు. (తరువాయి 4లో...)

## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే దామచర్ల





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 13) నగరంలోని పార్టీ కార్యాలయం నందు బుధవారం 47 మంది లబ్ధిదారులకు 34 లక్షల 15 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ఆరోగ్య ఖర్చుల కోసం ఒంగోలు నియోజకవర్గంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేయడం జరుగుతుందని, పేదవాడు అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం చేయించుకుంటే వారికి సీఎంఆర్ఎఫ్ నుండి నగదు అందించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంతో బాగుండాలి అనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో నగర పార్టీ అధ్యక్షులు బండారు మదన్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## కిషోరి వికాసం సమీక్ష





(షణ్ముఖ వెలుగు, కొండపి, మే 13) రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆడదాం ఆడదాం చక్కగా చదువుదాం వేసవి ఉచిత శిక్షణ తరగతులు ప్రోగ్రాం విజయవంతం చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి రామాంజనేయులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వైద్య అధికారి డాక్టర్ అనూష మాట్లాడుతూ తీవ్రమైన అలసట నీరసం ఊపిరి పీరుచుకోవడంలో ఇబ్బంది ఉంటే రక్తహీనత లక్షణాలని రక్తహీనత రాకుండా ఉండాలంటే ఆరు నెలలకు ఒకసారి ఆల్బెండల్ జోన్ మాత్రలు ఇవ్వాలని ఆమె వివరించారు. బుధవారం మండల కేంద్రమైన కొండేపి ఐసిడిఎస్ కార్యాలయంలో సూపర్వైజర్ విక్టోరియా రాణి ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎంపీడీవో రామాంజనేయులు అధ్యక్షత వహించారు. మండల కమిటీ కిషోర్ వికాసం సమీక్ష గ్రామ స్థాయిలో హెల్త్ అండ్ న్యూట్రిషన్, కిషోర్ వికాసం బంగారు బాల్యంలో భాగంగా కొండేపి మండలంలో హాజరైన సూపర్వైజర్ సమతుల ప్రసంగిస్తూ ఆకు కూరలు, పండ్లు, కూరగాయలు తినాలని అవగాహన కల్పించారు. సిహెచ్ఓ శాంతి మాట్లాడుతూ కిషోర్ బాలబాలికలకు రక్త పరీక్షలు నిర్వహించి వారి తల్లిదండ్రులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, మహిళా పోలీసు, సెక్రటరీ, ఎంఈఓ1 సురేఖ, ఎంఈఓ2 రామారావు, వెల్ఫేర్ డిజిటల్ అసిస్టెంట్, ఆశలు, కిషోర్ బాలబాలికలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 100 శాతం ఉత్తీర్ణతే లక్ష్యసాధనగా కృషి చేయాలి



ఆన్‌లైన్ దరఖాస్తుల్లో జిల్లా పేరు కనపడడం లేదని, ఈ విషయాన్ని రాష్ట్ర స్థాయి విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్ళి వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఈవో ఎం శ్రీనివాసులు, తహసిల్దార్ కృష్ణారెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంఈఓ నాగలక్ష్మి, సిడిపిఓ సుధా మారుతి, పొదిలి కమిషనర్ మారుతీరావు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు కార్యక్రమానికి వస్తున్న సమయంలో పొదిలి మండలం మాదిరెడ్డిపాలెం వద్ద మోటార్ సైకిల్–కారు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదాన్ని గమనించిన జిల్లా కలెక్టర్ కారు ఆపి గాయపడిన వారిని దగ్గర ఉండి చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించే విధంగా చర్యలు తీసుకొని మనవత్వాన్ని చాటుకున్నారు. చివరగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి ఫలితాల్లో 585 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచిన ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల విద్యార్థిని షేక్ మాహీన్‌ను జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత ప్రత్యేకంగా అభినందించి మరింత ఉన్నత చదువులు చదివి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.








## పిల్లలకి కావాల్సిన పోషక ఆహారంపై అవగాహన



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మే 13) మండల పరిధిలోని చాగల్లు ఎస్టి కాలనీలో కిషోర్ వికాసం ప్రోగ్రాం బుధవారం ఏర్పాటు చేసారు. ఈ మీటింగ్ కు సిడిపిఓ డి.మాధవిలత చాగల్లు పిఎస్ నవీదు హాజరయ్యారు. నవీద్ మాట్లాడుతూ పిల్లలకి కావాల్సిన పోషక ఆహారము ఎట్లా ఏ విధంగా తినాలి, ఆకుకూరలో ఏముంది, ఫ్రూట్స్‌లో ఏముంది, ఇవన్నీ కూడా తినాలి. తింటే రక్తం బాగా పట్టును అలానే రక్తహీనత ఉంటే ఎలాంటి ఇబ్బందులు గురవుతారని వివరించారు. సిడిపిఓ మాధవి లత పిల్లలు అసలు ఎలా ఎదుగుదల బ్లడ్ పర్సెంట్ తక్కువ అయి తే పిల్లలు ఎదుగుదల్లో ఎలా కుంటుపడుతుంది, అలా కుంటు పడకుండా మనం ఏ విధమైన ఆహారం తినాలి, కూరలు గురించి ఆకుకూరల గురించి తర్వాత, బాల్య వివాహాలు గురించి చైల్డ్ మ్యారేజ్ చేసుకుంటే ఎటువంటి నష్టాలు వస్తాయో గురించి తర్వాత వాళ్ళు చదువులు ఎప్పుడు దాకా చదవాలి ఏ క్లాస్ వరకు చదవాలి ఎప్పుడు ఏ ఎటువంటి మంచి నిర్ణయాలు తీసుకోవాలో కూడా చెప్పారు. అలా లేకుండా ముందుగానే మనం వివాహాలు చేసుకున్న గాని చదువు మానేస్తే, గాని మంచి ఫుడ్ తినకపోయినా గాని రక్తహీనత వచ్చి అనేక రోగాలు బారిన పడతామని తర్వాత ఈ కుర్కురేలు లేసి చార్ట్స్ మసాలాలు పానీపూరీలు పెరుగు పూరీలు ఇటువంటి ఆహారాలు ఎప్పుడు కూడా తినకూడదని వివరించారు. అలానే ప్లాస్టిక్ కవర్స్ లో టీ కాఫీలు తీసుకొని వచ్చి తాగకూడదు, ఇలా తాగితే క్యాన్సర్ వ్యాధుల బారిన పడతారని వివరించారు. కిషోరి వికాస శిక్షణా కార్యక్రమంలో పలు విషయాలు అనేక విషయాలు మాధవి లత తెలియజేశారు. సూపర్వైజర్ కె రమాదేవి మాట్లాడుతూ పిల్లలందరూ కూడా మగపిల్లలకు బ్లడ్ పర్సెంట్ ఎంత ఉండాలి ఆడపిల్లలకు బ్లడ్ పర్సెంట్ ఎంత ఉండాలి అని తెలియజేశారు. ఎలా టెస్ట్ చేస్తారో కూడా వివరించారు. అందరూ కూడా మిడ్ డే మీల్స్ ఇచ్చే ఆహారం అందరు కచ్చితంగా తినాలి. ఇలా తింటేనే మంచిగా బ్లడ్ వస్తుందన్నారు. ప్రభుత్వం మన ఆరోగ్య పరిస్థితి ఆలోచించి మిడ్ డే మీల్స్‌లో మెనూ ప్రకారం వంటలు చేసి మన పిల్లలందరూ కూడా పెడుతూ వారు అప్పుడే మంచి భవిష్యత్తుకి వస్తుంది. అలానే మంచి బ్లడ్ పర్సెంట్ పెరుగుతుంది కాబట్టి అందరు కూడా మధ్యాహ్నం భోజనం పథకంలో గాని ఇంట్లో గాని ప్రతి ఒక్కళ్ళు రోజుకి ఒక పండు ఏదైనా గాని అలానే ఆకుకూరలతో కూడిన ఆహారం తినాల్సిందిగా వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, సచివాలయం అధికారులు పాల్గొన్నారు.



## జలధార – జలహారతి పనులను వేగవంతం చేయాలి

ఆగస్టులో సామూహిక గృహ ప్రవేశాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినందున హౌసింగ్ పథకంలో భాగంగా లబ్ధిదారులు త్వరగా తమ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునేలా చూడాలని చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జడ్పీ సీఈవో చిరంజీవి, డిపిఓ వెంకటేశ్వరరావు, డ్వామా పి.డి. జోసెఫ్ కుమార్, హౌసింగ్ పి.డి శ్రీనివాస ప్రసాద్, ఇరిగేషన్ ఎస్ఈ వరలక్ష్మి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు, అన్ని మున్సిపాలిటీల కమిషనర్లు పాల్గొన్నారు. దీనికి ముందుగా ఘన వ్యర్థాల నిర్వహణపై కేంద్రప్రభుత్వం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్, అన్ని మున్సిపాలిటీల కమిషనర్లు పాల్గొన్నారు.

## 21 నుంచి ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

చీఫ్ సూపరింటెండెంట్ల కేటాయింపు, ఫ్లయింగ్ స్క్వాడ్స్, ప్రశ్న పత్రాల తరలింపు వంటి విషయాల్లో నిబంధనలను ఎంతమాత్రమూ ఉల్లంఘించకూడదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డీఈవో రేణుక, డి.ఎస్.పి. (ఏ.ఆర్) కె శ్రీనివాసరావు, డిఎంహెచ్వో వెంకటేశ్వర్లు, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ రామ్ భూపాల్ రెడ్డి, ఏపీఎస్ఆర్టీసీ, పోస్టల్, విద్యుత్ శాఖల అధికారులు పాల్గొన్నారు.


### భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని వాణిజ్య సముదాయాలు నిర్మించాలి



## చలివేంద్రం ప్రారంభం



(షణ్ముఖ వెలుగు, పొదిలి, మే 13) మాజీ సర్పంచ్ పెమ్మని ఓంకార్ తండ్రి పెమ్మని ఓబులేసు పేరున స్థానిక ఆర్టీసి బస్టాండ్ సమీపంలో టీచర్ బాల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ పెమ్మని ఓంకార్ చలివేంద్రం ఏర్పాటు చేశారు. బుధవారం చలివేంద్రాన్ని పొదిలి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దోర్నాల అంజిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాశం నరసింహరాజు, షేక్ మహమ్మద్, పొదిలి మండల జనసేన పార్టీ నాయకులు షేక్ హల్చల్ జహీర్, మదర్ వలి, వాసు, గంధం ఎలీషా, యక్కంటి శ్రీనివాసరెడ్డి, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## నారీశక్తి భవన్ (మహిళా భవన్) నిర్మాణం కొరకు స్థలం కేటాయించాలని కలెక్టర్ విజయ సునీతకు వినతి



(షణ్ముఖ వెలుగు, పొదిలి, మే 13) పొదిలి నగర పంచాయతీ పరిధిలో ఉన్న ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల సందర్శనార్థం బుధవారం మార్కాపురం జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత వచ్చారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి బెల్లంకొండ విజయలక్ష్మి కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. పొదిలి నగర పంచాయతీ పరిధిలో మహిళలు కళా, నైపుణ్య, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ప్రభుత్వ, ప్రభుత్వేతర (మహిళా సాధికారత కొరకు) వివిధ కార్యక్రమాలు నిర్వహించుకొనుటకు గాను పొదిలి పట్టణంలో నారీ శక్తి భవన్ ఏర్పాటు ఆవశ్యకత ఉందని తెలిపారు. అందుకు గాను ప్రభుత్వం తరఫున స్థలం కేటాయించి సహకరించాలని కలెక్టర్‌కు ఆమె వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం స్థలం కేటాయిస్తే అందులో స్వచ్ఛందంగా భవనం నిర్మించుకుని మహిళలకు సంబంధించిన వివిధ కార్యక్రమాలు నిర్వహించుకుంటామని కలెక్టర్‌కి తెలిపారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి పరిశీలిస్తామని తెలియజేశారు. కలెక్టర్ వెంట జిల్లా ఉపవిద్యాశాఖ అధికారి (ఇంచార్జి) ఎం శ్రీనివాసులు, తహశీల్దార్ ఎంవి కృష్ణారెడ్డి, పొదిలి నగర కమిషనర్ మారుతీరావు, స్థానిక రెవిన్యూ అధికారులు, ఉమ్మడి ప్రకాశం జిల్లా బిజెపి మైనార్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాదర్ భాషా, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య నిర్వహణ పై ప్రజల సంతృప్తి స్థాయి పెంచేలా పనిచేయాలి

జిల్లా కలెక్టర్ పి రాజాబాబు








**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, మే 13)**
ఒంగోలు నగర కార్పొరేషన్ పరిధిలో పారిశుధ్య నిర్వహణ పటిష్టంగా నిర్వహించడంతో పాటు పారిశుధ్య నిర్వహణ పై ప్రజల సంతృప్తి స్థాయి పెంచేలా పనిచేయాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు మున్సిపల్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ పి రాజాబాబు ఒంగోలు కార్పొరేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాలను ఆకస్మికంగా సందర్శించి పారిశుధ్య నిర్వహణను అలాగే నిరుపయోగంగా ఉన్న కార్పొరేషన్ స్థలాలను పరిశీలించారు. తొలుత జిల్లా కలెక్టర్ నగర పరిధిలోని కొత్త మామిడపాలెంలో ఉన్న విండ్రో కంపోస్టింగ్ యూనిట్‌ను సందర్శించి సేంద్రీయ వ్యర్థాలను ఎరువుగా మార్చే పద్ధతి పరిశీలించి నిర్వాహకుల నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చెత్త సంపద కేంద్రాన్ని సందర్శించారు. చెత్త సంపద కేంద్రాలు పటిష్టంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. తదుపరి జిల్లా కలెక్టర్ గాంధీ పార్కును సందర్శించి పార్కు నిర్వహణను పరిశీలించారు. నిర్మాణంలో వున్నా వాకింగ్ ట్రాక్ ను త్వరితగతిన పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. పార్కు ప్రక్కనే నిరుపయోగంగా ఉన్న ఖాళీ స్థలాన్ని పరిశీలించారు. అనంతరం పివిఆర్ స్కూల్ ప్రక్కన నిర్మిస్తున్న సులభ్ కాంప్లెక్స్ నిర్మాణాన్ని పరిశీలించి త్వరితగతిన నిర్మాణం పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఊట చెరువు ప్రాంతాన్ని సందర్శించి నిరుపయోగంగా ఉన్న ఖాళీ స్థలాలను పరిశీలించి, ఈ స్థలాలను ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేసేలా ప్రణాలికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఆ ప్రాంతంలో పారిశుధ్య నిర్వహణ పట్ల జిల్లా కలెక్టర్ అసంతృప్తిని వ్యక్తం చేస్తూ పారిశుధ్య నిర్వహణ పటిష్టంగా నిర్వహించడంతో పాటు పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రజల సంతృప్తి స్థాయి పెంచేలా పనిచేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అద్దంకి బస్టాండ్ వద్ద వున్న మున్సిపల్ స్థలాన్ని, పాత కూరగాయల మార్కెట్ స్థలాన్ని, శ్రీ బాపూజీ కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న మున్సిపల్ స్థలాన్ని పరిశీలించారు. ఒంగోలు నగరంలో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట ఒంగోలు మున్సిపల్ కమిషనర్ రాంభూపాల్ రెడ్డి, మున్సిపల్ ఇంజనీర్ ఐషయ్య, ఎంహెచ్ఓ వైష్ణవి, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో టిడిపి నేత గంగరాజు మృతి




**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, మే 13)**
తెలుగుదేశం పార్టీ కీలక నేత గుమ్మ గంగరాజు (48) గురువారం ఉదయం 6.30 గంటల సమయంలో గుంటూరులోని ఓ ప్రైవేటు వైద్యశాలలో మృతి చెందారు. మూడు రోజుల క్రితం గుండెపోటుతో ప్రైవేటు వైద్యశాలలో చికిత్స నిమిత్తం చేరారు. వైద్య సేవలు పొందిన ప్రయోజనం లేకపోయింది. గంగరాజు భార్య ఇందిరా ప్రియదర్శిని కాంగ్రెస్ పార్టీ తరపున మండల జడ్పిటిసిగా పనిచేశారు. గంగరాజు అప్పట్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా పని చేశారు. ఆ తర్వాత జరిగిన పరిణామాలతో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆ పార్టీల కీలక నేతగా ఎదిగారు. జిల్లా కమిటీ కో కన్వీనర్ గా వ్యవహరిస్తున్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిశీలకులుగా టిడిపి అధిష్టానం బాధ్యతలు అప్పగించింది. గుమ్మా గంగరాజు స్వగ్రామం పెద్దారవీడు మండలంలోని దేవరాజు గట్టు. అదే గ్రామంలో ఇందిరా ప్రియదర్శిని విద్యాసంస్థలను నెలకొల్పాడు. బీఈడీ, డిఈడి, డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్నాడు. శ్రీ వేణుతల కాటమరాజు గంగాభవాని గుడి చైర్మన్ గా కొనసాగుతున్నారు. ఆయన మృతి పట్ల పలువురు రాజకీయ ప్రముఖులు, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, ఏపి టూరిజం కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, మాజీ ఎమ్మెల్యే కేపీ కొండారెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు శాసనాల వీరబ్రహ్మం, తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

## దైవాలరావూరులో పడకేసిన పారిశుధ్యం





**(షణ్ముఖ వెలుగు, కొరిశపాడు, మే 13)**
దైవాలరావూరు గ్రామంలోని ఎస్సీ కాలనీ నందు పారిశుధ్యం పడకేసింది. రోడ్డుపై మురుగునీరు పారడంతో ప్రజలు ముక్కు మీద వేలు వేసుకొని నడవవలసిన పరిస్థితి ఏర్పడింది. దుర్వాసనతో ఇళ్ల వద్ద ఉండలేకపోతున్నామని, ఎక్కడ వ్యాధులు వస్తాయోనని భయపడుతున్నామని, రోడ్డుపైకి తమ పిల్లల్ని పంపించాలంటేనే వారి ఆరోగ్యం పట్ల ఆందోళనగా ఉందని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. సైడ్ కాలువలు లేకపోవడం, మురుగునీరు రోడ్డుపైకి పారటం తమకు పరిపాటిగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు గ్రామాలలో శానిటేషన్ పై ఎండిఓ రాజ్యలక్ష్మి నిరంతరం కృషి చేస్తూ అధికారులకు సూచనలు చేస్తున్నప్పటికీ,గ్రామస్థాయిలో బాధ్యత వహించవలసిన అధికారులు పట్టించుకోవడంలేదనే విమర్శలు కాలనీవాసుల్లో వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తమ కాలనీలో మురుగు సమస్య ను పరిష్కరించాలని పలువురు కాలనీ ప్రజలు కోరుతున్నారు.

## నీటి ఎద్దడి నివారణకు బోర్ల మరమ్మతులు చేపట్టండి

**సర్పంచుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు వీరభద్రాచారి**



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 13)**
జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో ఉన్న బోరుబావులను మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తేవాలని , దీని ద్వారా నీటి ఎద్దడి నివారించాలని సర్పంచుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, పర్యావరణ పరిరక్షణ సంస్థ చైర్మన్ జి వీరభద్రాచారి ప్రత్యేక అధికారులను కోరారు. బుధవారం సంఘ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గ్రామాలలో పంచాయతీ పాలన లేనందున అధికారులు ప్రజల పక్షాన నిలిచి ప్రజల కనీస నీటి అవసరాలను తీర్చాలని కోరారు. అనేక గ్రామాల్లో బోరు బావులు మరమ్మత్తులకు లోనై పట్టించుకోని పరిస్థితులలో ఆయా ప్రాంతాలలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, దీనిపై మండల, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు గ్రామీణ ప్రాంతాలలో మంచినీటి ఎద్దడి లేకుండా కార్యాచరణ నిర్మించాలని కోరారు. సిపిడబ్ల్యు స్కీములు నిర్వహణపై జిల్లా అధికారులు పర్యవేక్షణ ఉంచాలని, ఆయా కాంట్రాక్టర్లు బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్న అందువల్ల స్కీం ప్రయోజనాలు వేసవిలో ప్రజలకు అందడం లేదని అన్నారు. రక్షత మంచినీటి పథకాల నిర్వహణ కూడా ఆయా గ్రామ కార్యదర్శులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. వేసవి మంచినీటి ఎద్దడికి ప్రభుత్వం కేటాయించిన ప్రత్యేక నిధులను సద్వినియోగం చేయాలని అధికారులను వీరభద్రాచారి కోరారు. ప్రత్యేక పాలన సందర్భంగా అధికారులు గ్రామాలకు రావడంలేదని ఇది ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## వడ్డెర సోదరులతో అవగాహన సదస్సు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 13)**
ఒంగోలు కలెక్టర్ ఆఫీస్ ఎదురుగా ఉన్నటువంటి బీసీ స్టడీ సర్కిల్ నందు ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 22 మీద వడ్డెర సోదరులతో అవగాహన సదస్సు జరిగింది. ఈ సమస్యను బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ డిడి, మైనింగ్ ఆఫీసర్ పాల్గొన్నారు. ప్రభుత్వం వడ్డెర సోదరులకు, వడ్డెర కమ్యూనిటీకి ఇచ్చినటువంటి రాయితీలను, క్వారీ లీజులు, రోడ్ మెటల్ గ్రావెల్ మీద ఇచ్చినటువంటి రాయితీలను వారికి వివరించడం జరిగింది. వారికి ఇతర దప్పుల మీద కూడా రిజర్వేషన్ కావాలని అడగటం జరిగింది. లిఖిత పూర్వకంగా ఇచ్చినటువంటి దరఖాస్తు ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందని చెప్పారన్నారు. జీవో నెంబర్ 92కు సంబంధించినటువంటి ప్రభుత్వం ఇచ్చే రాయితీల గురించి కూడా వాళ్లకు వివరించారు.

## మండల టాపర్ బత్తుల పూజితకు అభినందన ప్రతిభా పురస్కారం



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 13)**
కొత్తపట్నం మండలం ఈతముక్కల గ్రామానికి చెందిన ఆటో కార్మికుడు ఆనందబాబు కుమార్తె బత్తుల పూజిత 2025 - 26 విద్యా సంవత్సరానికి పదవ తరగతి ఫలితాలలో అద్భుతమైన ప్రతిభ కనబర్చి కొత్తపట్నం మండల స్థాయిలో 579/600 మార్కులతో మొదటి ర్యాంకు సాధించి అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచినందుకు అభినందించి సత్కరించడం జరిగింది. బుధవారం సాయంత్రం ఒంగోలు గుంటూరు రోడ్డులోని శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో చీఫ్ జాయింట్ రీప్లేస్ మెంట్ సర్జన్ డాక్టర్ చాపల వంశీ కృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చిన్ననాటి నుండే ఉన్నత లక్ష్యాలని నిర్దేశించుకుని ప్రణాళికా బద్దంగా చదివి వాటిని నెరవేర్చుకోవాలని అన్నారు. పేద కుటుంబం నుండి కష్టపడి, ఈతముక్కల ప్రభుత్వ పాఠశాలలో చదివి 579 మార్కులతో కొత్తపట్నం మండల స్థాయిలో మొదటి ర్యాంకు సాధించి అందరికీ ఆదర్శంగా నిలిచిన చిరంజీవి బత్తుల పూజిత ను అభినందించి జ్ఞాపిక, మెరిట్ స్కాలర్ షిప్ రూ.10 వేల నగదు బహుమతితో సత్కరించడం జరిగింది. చదువు విలువ తెలుసుకుని ఆర్థిక భారాన్ని సైతం లెక్కచేయకుండా పిల్లల్ని బాగా చదివిస్తున్నందుకు పూజిత తండ్రి ఆనందబాబును కూడా అభినందించి సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈతముక్కల హైస్కూల్ హెడ్ మాస్టర్ చెంచు పున్నయ్య, హై రిస్క్ ప్రెగ్నెన్సి, సంతాన సాఫల్యత స్పెషలిస్ట్ డా. చాపల శాంత కుమారి, జనరల్ ఒ ఫ్యామిలీ ఫిజీషియన్, డయాబెటాలజిస్ట్ డా.సానల ధీరజ్ బాబు, కంటి వైద్య నిపుణులు డాక్టర్ పురాణం మహిత, చిన్న పిల్లలు, పురిటి బిడ్డల వైద్య నిపుణులు డాక్టర్ నరహరి వెంకట సుస్మిత, ఊపిరితిత్తుల వైద్య నిపుణులు డా. నాగిడి కుమార్ వర్మ, జనరల్ ఒ లేపరోస్కోపిక్ సర్జన్ డా. దోనె సృజన్, ఆర్ ఎమ్ ఓ డాక్టర్ కొప్పోలు సౌమిత్ర పల్లవ్, దంత వైద్య నిపుణులు డా. కగ్గా చైతన్య ప్రియ, ఫిజియోథెరపి వైద్య నిపుణులు డా. పొక్కినగారి ఏడుకొండలు, జనరల్ మేనేజర్ పల్లా సురేష్, నర్సింగ్ సూపరింటెండెంట్ ఆర్య, సిబ్బంది పాల్గొన్నారు.

## యువకుడి మృతి పట్ల మాజీ మున్సిపల్ చైర్మన్ సంతాపం



**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, మే 13)**
బద్వేల్ పట్టణంలోని 28వ వార్డు పరిధిలో గల పెదుల్లపల్లి బాలయ్య కుమారుడు (19) అకస్మాత్తుగా మృతి చెందడం పట్ల మాజీ మున్సిపల్ చైర్మన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బుధవారం మృతుని కుటుంబాన్ని ఆయన స్వయంగా పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న వయసులోనే యువకుడు మరణించడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. అనంతరం హరిజనవాడ నివాసితులకు పలు ఆరోగ్య సూచనలు చేశారు. పట్టణంలోని అర్బన్ హెల్త్ సెంటర్లను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, ముందస్తుగా రక్త పరీక్షలు చేయించుకోవడం ద్వారా అనారోగ్య సమస్యలను గుర్తించి ప్రాణాపాయం నుంచి కాపాడుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ రంగారెడ్డి, వార్డు కౌన్సిలర్ చింతపల్లి శ్రీనివాసులు మరియు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఫ్రీ పీహెచ్డీ ఫలితాలు, డిగ్రీ ఆరవ సెమిస్టర్ ఫలితాలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 13)

ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయంలో విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ డీవీఆర్ మూర్తి, రిజిస్ట్రార్ బి హరిబాబు ఆదేశాల మేరకు విశ్వవిద్యలయ కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ జి సోమశేఖర ప్రీ పిహెచ్డి ఫలితాలను విడుదల చేయడం జరిగినది. మొత్తం 52 మంది హాజరు కాగా 94.23 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపల్ ,రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్ నిర్మలమణి పాల్గొన్నారు. విశ్వవిద్యాలయంలో డిగ్రీ ఆరవ సెమిస్టర్ ఫలితాలను విశ్వవిద్యాలయ అడిషనల్ కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ ఏ భారతీదేవి పాల్గొని ఫలితాలను విడుదల చేశారు. 5893 మంది విద్యార్థిని, విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 99.85% ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఏసీఈ సహాయకులు డాక్టర్ ఎన్ సురేష్ , సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ ఆఫ్ అకాడమిక్స్, ఓ ఎస్ డి ప్రొఫెసర్ రాజమోహను, సోషల్ వర్క్ హెచ్ ఓ డి శ్రీనివాసు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమం జయప్రదం చేసారు.

# వివాహ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, మే 13)

మండలంలోని బద్వీడు చెర్లోపల్లి గ్రామంలో బుధవారం నిర్వహించిన మూలవారి వివాహ వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ శుభకార్యానికి మాజీ ఎమ్మెల్యేలు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు హాజరై సందడి చేశారు. ఈ కార్యక్రమానికి యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, పల్నాడు జిల్లా వైసీపీ అధ్యక్షుడు, మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు చంద్రశేఖర్‌రెడ్డి, కేపీ కొండారెడ్డి ఈ వివాహ వేడుకలో ప్రత్యేకంగా పాల్గొన్నారు. వేదిక పై నూతన వధూవరులను కలిసి, పుష్పగుచ్ఛాలు అందించి వారిని నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు. వివాహానికి వచ్చిన అతిథులతో నేతలు కాసేపు ముచ్చటించి, స్థానికుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ వివాహ వేడుకలో నియోజకవర్గ స్థాయిలోని ముఖ్య వైకాపా నాయకులు, పెద్దారవీడు మండల కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి ఏరువ సేనారెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు మూల రమాదేవి, నియోజకవర్గ మాజీ సోషల్ మీడియా కన్వీనర్ ఒద్దుల లక్ష్మిరెడ్డి, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# జనగణన సర్వే తనిఖీ






(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, మే 13)

కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మున్సిపాలిటీ పరిధిలో జనగణన 2026-27 సర్వేను మున్సిపల్ కమీషనర్ పర్వతనేని శ్రీధర్ బుధవారం స్వయంగా క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. పురపాలక సంఘం పరిధిలో 1, 2 వార్డులలో జరుతున్న జనగణన సర్వేను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లతో కలిసి వార్డుల్లో పర్యటించి, ఇళ్ల నెంబర్స్ నమోదు, హౌస్ లిస్టింగ్ ప్రక్రియను పర్యవేక్షించారు. వివరాల సేకరణలో ఎటువంటి తప్పులు దొర్లకుండా, ప్రజల నుండి ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించాలని కమిషనర్ సిబ్బందిని ఆదేశించారు. డిజిటల్ పద్ధతిలో జరుగుతున్న ఈ ప్రక్రియలో మొబైల్ యాప్‌ల వినియోగంపై తగిన సూచనలు చేశారు. జనగణన అనేది దేశాభివృద్ధికి అత్యంత కీలకమైన ప్రక్రియ అని, తమ వద్దకు వచ్చే ఎన్యూమరేటర్లకు ప్రజలందరూ సహకరించి సరైన వివరాలు అందజేయాలని కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో సెన్సస్ సూపర్‌వైజర్లు, మునిసిపల్, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఏలూరి కృషి... పేదలకు ఆర్థిక భరోసా
# సీఎంఆర్ఎఫ్‌తో అత్యవసర వైద్యం అందిస్తున్న ప్రభుత్వం

## సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.4,21,544 ఆర్థిక సాయం
## ఎమ్మెల్యే ఏలూరితో 4 కుటుంబాలకు చేయూత

(షణ్ముఖ వెలుగు, మార్టూరు, మే 13)

అనారోగ్యంతో బాధపడుతూ వైద్య ఖర్చులు భరించలేక ఆందోళన చెందుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అండగా నిలుస్తున్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా అత్యవసర వైద్య సహాయం అందిస్తూ పలువురు కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నారు. ఇటీవల నాలుగు కుటుంబాలకు లక్షల రూపాయల సహాయం అందజేసి మానవీయత చాటుకున్నారు.



**పేదలకు సేవ చేయడమే లక్ష్యంగా....**

పేదరికం కారణంగా చికిత్సకు దూరమవుతున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆశాకిరణంగా మారుతోంది. "డబ్బుల్లేక వైద్యం ఆగిపోతుందేమో" అన్న ఆందోళనలో ఉన్న కుటుంబాలకు ఎమ్మెల్యే ఏలూరి తక్షణ స్పందన ఊరటనిస్తోంది. అత్యవసర సమయంలో ప్రభుత్వ సహాయం అందడంతో బాధిత కుటుంబాలు కన్నీటి పర్యంతమవుతూ కృతజ్ఞతలు తెలిపారు. "ప్రజల ఆరోగ్యం ముఖ్యం... ఆర్థిక ఇబ్బందుల వల్ల ఎవరికీ వైద్యం ఆగకూడదు" అనే లక్ష్యంతో సీఎం సహాయ నిధి ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి సహాయం అందేలా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసి పేదల ఆరోగ్య విషయంలో ఎప్పటికప్పుడు నిరంతరం పర్యవేక్షిస్తూ... స్వయంగా సీఎంఓ కు మా ప్రతినిధి వెళ్లి మోనిటరింగ్ చేసి వైద్యం అందించేలా కృషి చేయడం జరుగుతుందన్నారు.

**ముఖానికి శస్త్రచికిత్సకు చేయూత...**

మార్టూరు మండలం కోనంకి గ్రామానికి చెందిన అమర్తలూరి వీరయ్య(45) ముఖం ఎడమ భాగం అనూహ్యంగా ఉబ్బి చీము ఏర్పడడంతో కుటుంబ సభ్యులు గుంటూరులోని కేర్ వెల్ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు శస్త్రచికిత్స అవసరమని సూచించారు. దిగువ మధ్యతరగతి కుటుంబానికి చెందిన వీరయ్య వైద్య ఖర్చులు భరించలేని పరిస్థితిలో ఎమ్మెల్యే ఏలూరిని ఆశ్రయించారు. స్పందించిన ఎమ్మెల్యే సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.50 వేల చెక్కును అందించారు.

**గుండె శస్త్రచికిత్సకు రూ.1.51 లక్షలు...**

మార్టూరు మండలం వలపర్ల గ్రామానికి చెందిన మూకిరి కిషోర్(47) గుండె సంబంధిత సమస్యతో గుంటూరులోని కిమ్స్ శిఖర ఆసుపత్రిలో చేరారు. వైద్యులు గుండెకు స్టెంట్లు వేయాలని సూచించారు. పేద కుటుంబానికి చెందిన కిషోర్ వైద్య ఖర్చుల కోసం ఇబ్బంది పడుతున్న తరుణంలో ఎమ్మెల్యే ఏలూరిని ఆశ్రయించగా, సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.1,51,616 సహాయం అందించారు.

**వెన్నుపూస శస్త్రచికిత్సకు అండ....**

కోనంకి గ్రామానికి చెందిన ఉప్పలపాటి నాగలక్ష్మి(60) వెన్నుపూస క్రింద భాగం నొప్పితో తీవ్రంగా బాధపడుతున్నారు. గుంటూరులోని ఆదిత్య మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో పరీక్షించిన వైద్యులు డిస్క్‌కు శస్త్రచికిత్స అవసరమని తెలిపారు. వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న ఆమె భర్త ఆంజనేయులు వైద్య ఖర్చులపై ఆందోళన చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఏలూరి సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.1,43,490 చెక్కును అందజేశారు.

**గర్భసంచి ఆపరేషన్‌కు సాయం...**

కారంచేడు మండలం యర్రంవారిపాలెం గ్రామానికి చెందిన యర్రం నాగచైతన్య(29) గర్భ సంబంధిత సమస్యతో బాధపడుతుండగా, కుటుంబ సభ్యులు చీరాలలోని మాణిక్యమ్మ మల్టీ స్పెషల్ ఆసుపత్రికి తరలించారు.

వైద్యులు గర్భసంచి తొలగింపు శస్త్రచికిత్స చేయాల్సి ఉంటుందని తెలిపారు. వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న ఆమె భర్త రవీంద్రరెడ్డి ఆర్థిక ఇబ్బందుల్లో ఎమ్మెల్యే ఏలూరిని ఆశ్రయించగా, సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.76,438 చెక్కును అందించారు.

# సౌర కాంతులతో 'సూర్య అగ్ని' ప్రగతి ప్రస్థానం

## ఒంగోలు అమర్ హాస్పిటల్‌లో 50 కేవీ సోలార్ ప్లాంట్ ప్రారంభం
## పొదిలి నుండి విస్తరిస్తున్న నమ్మకం
## వినియోగదారుల మన్ననలతో దూసుకుపోతున్న ఏజెన్సీ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 13)




మారుతున్న కాలంతో పాటు విద్యుత్ అవసరాలు పెరుగుతున్న వేళ, పర్యావరణ హితమైన సౌర శక్తి వినియోగంలో సూర్య అగ్ని సోలార్ ఏజెన్సీ సంచలనం సృష్టిస్తోంది. పొదిలిలో అడుగులు వేసి, నేడు జిల్లా వ్యాప్తంగా తన సేవలను విస్తరిస్తూ వినియోగదారుల నమ్మకాన్ని గెలుచుకుంటోంది. తాజాగా బుధవారం ఒంగోలు నెల్లూరు బైపాస్‌లోని సంఘమిత్ర ఆసుపత్రి, పిఎల్ఆర్ కళ్యాణ మండపం సమీపంలో నూతనంగా నిర్మించిన అమర్ హాస్పిటల్‌లో సూర్య అగ్ని సోలార్ వారు 50 కిలో వాట్స్ సామర్థ్యం గల సోలార్ పవర్ ప్లాంట్‌ను విజయవంతంగా ఏర్పాటు చేశారు. భారీ విద్యుత్ అవసరాలు ఉండే ఆసుపత్రులకు ఈ సోలార్ వ్యవస్థ ద్వారా విద్యుత్ ఖర్చులు తగ్గడమే కాకుండా, నిరంతర నాణ్యమైన విద్యుత్ అందుబాటులో ఉంటుందన్నారు. పొదిలి దర్శి రోడ్డులోని దుగ్గంపూడి సుబ్బమ్మ, సుబ్బారెడ్డి, హనీమూన్ శ్రీనివాసరెడ్డి కాంప్లెక్స్ వద్ద ప్రధాన కార్యాలయంగా ప్రారంభమైన ఈ సంస్థ, అనతి కాలంలోనే అగ్రగామిగా నిలిచింది. అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన సోలార్ ప్యానెల్స్, అనుభవజ్ఞులైన ఇంజనీర్ల పర్యవేక్షణలో బిగింపు, అమ్మకం తర్వాత కూడా పకడ్బందీగా సర్వీసింగ్ అందించడం, "ఖర్చు తక్కువ - వెలుగు ఎక్కువ" అనే నినాదంతో అటు ఇళ్లకు, ఇటు వాణిజ్య సంస్థలకు సూర్య అగ్ని సోలార్ అందిస్తున్న సేవలు జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. ఇంటికి లేదా వ్యాపార సంస్థలకు సోలార్ ఏర్పాటు చేయాలనుకున్నవారు నమ్మకానికి కేరాఫ్ అడ్రస్ అయిన సూర్య అగ్ని సోలార్ ఏజెన్సీని సంప్రదించాలని కోరారు.

# బంగారు దుకాణాల్లో చోరీల నివారణకు కఠిన చర్యలు


## బంగారు దుకాణాల యజమానులతో సీఐ మల్లికార్జున సమావేశం

(షణ్ముఖ వెలుగు, కంభం, మే 13)

జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు కంభం సీఐ మల్లికార్జున సమావేశం కంభం పట్టణంలోని బీవీ పేట మరియు కంభం పరిధిలో ఉన్న బంగారు దుకాణాల యజమానులతో కంభం సీఐ మల్లికార్జున ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ సమావేశంలో చోరీల నివారణ, భద్రతా చర్యలు, అప్రమత్తతపై కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ప్రతి బంగారు దుకాణంలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, నాణ్యమైన సెక్యూరిటీ గార్డులను నియమించాలని సీఐ ఆదేశించారు. రాత్రి వేళల్లో అదనపు జాగ్రత్తలు పాటించాలని, అనుమానాస్పద వ్యక్తులపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. బంగారు దుకాణాల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించిన సీఐ మల్లికార్జున, వ్యాపారులు పోలీసులతో సమన్వయంతో పనిచేస్తే నేరాలను సమర్థవంతంగా అరికట్టవచ్చని తెలిపారు.




# తలార్లపల్లి నుండి శ్రీశైలం టిడిపి నాయకుల పాదయాత్ర



(షణ్ముఖ వెలుగు, నూజెండ్ల, మే 13)

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలని, నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని, వినుకొండ ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు భారీ మెజార్టీతో గెలవాలని ఎన్నికల సమయంలో మొక్కుకున్న తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు తమ కోరిక నెరవేరడంతో కృతజ్ఞతగా ఈ పాదయాత్రను చేపట్టారు. తలార్లపల్లి సోమేశ్వర ఆలయం నుండి శ్రీశైలం మల్లికార్జున స్వామి దేవస్థానం వరకు సాగే ఈ మొక్కుబడి పాదయాత్రను రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ మోతడక వీరాచారి, కొలకలూరు నవకోటి మీసాల గోపి ప్రారంభించారు. వినుకొండ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ మీసాల మురళి యాదవ్ ఈ యాత్రను జెండా ఊపి ప్రారంభిస్తూ, కూటమి విజయం కోసం మొక్కులు తీర్చుకోవడానికి పాదయాత్ర చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడమే కాకుండా, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలలో సూపర్ సిక్స్ పథకాలను విజయవంతంగా అమలు చేస్తూ చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధిలో మరింతగా ముందడుగు వేయాలని ఆయన ఆకాంక్షించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి నూరు శాతం విజయాలు సాధించి చంద్రబాబు నాయుడుకు కానుకగా ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నూజెండ్ల సొసైటీ అధ్యక్షులు బచ్చు అంజి రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గంగినేని బాబు, మాజీ బీసీ సెల్ అధ్యక్షులు బత్తుల గోవిందరాజులు, ఉపాధ్యక్షులు ఏపినగండ్ల యోగేశ్వర్, మీసాల కృష్ణయ్య, రావులపల్లి శీను, ఒంటేరు ఏడుకొండలు, బూత్ కన్వీనర్ రావులపల్లి గోపి, యువ నాయకులు కొలుకులూరి మణికంఠ తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు.

# జనగణనను పరిశీలించిన ప్రత్యూష

(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, మే 13)



మండలంలో చిన్నగంజాం గ్రామంలో జరుగుతున్న జనగణన కార్యక్రమ పనితీరును జిల్లా కో ఆర్డినేటర్ గంటా ప్రత్యూష మండల తహశీల్దార్ జె.ప్రభాకరరావు తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు మ్యాప్ యాప్ వినియోగంపై సందేహాలను నివృత్తి చేసి, అర్హులందరికీ న్యాయం జరిగేలా, దేశాభివృద్ధికి దోహదపడేలా ఖచ్చితమైన సమాచారాన్ని నమోదు చేయాలని సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జె ప్రభాకరరావు, ఎఎస్ఓ చాలా శివ ప్రసాద్, సూపర్వైజర్ ఈ శ్రీనివాసరావు, ఎన్యూమరేటర్లు ఎన్.ఎస్ మీనాక్షి, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# బస్సు ప్రమాద బాధితులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాగేశ్వరరావు





పరామర్శించిన ఎమ్మెల్యే

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మే 13)

ఈ ఏడాది మార్చి 26వ తేదీన మార్కాపురం సమీపంలోని రాయవరం వద్ద జరిగిన బస్సుప్రమాదంలో, వలేటివారిపాలెం మండలం అంకభూపాలపురం గ్రామానికి చెందిన ఒక మహిళ చనిపోగా, ఇద్దరు గాయపడ్డారు. ఆ ఘటనపై వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం ప్రకటించారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు బుధవారం అంక భూపాలపురం వెళ్లి, బాధిత కుటుంబాలను పరామర్శించారు. ప్రభుత్వం పంపించిన చెక్కులను వారికి అందించారు. బస్సు ప్రమాదంలో మృతి చెందిన బండారు పద్మ కుటుంబానికి 5 లక్షలు మంజూరు కాగా, ఆమె తల్లి అనంతమ్మకు ఎమ్మెల్యే చెక్కు అందించారు. పద్మ పిల్లలు ఇద్దరినీ ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ స్కూల్‌లో చదివిస్తామని హామీ ఇచ్చారు.

తీవ్రంగా గాయపడ్డ బత్తుల మణెమ్మను ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. 2 లక్షల రూపాయల చెక్కును ఆమె భర్త వెంకటయ్యకు అందించారు. ఒంగోలు రిమ్స్‌తో మాట్లాడి మణెమ్మకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. మరో బాధిత చిన్నారి బత్తుల రోహన్ ను ఎమ్మెల్యే నాగేశ్వరరావు పరామర్శించారు. బాలుడి తల్లి శ్రీలక్ష్మికి 2 లక్షల ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపంలో అందించారు. రోహన్ చదువుకు అన్నివిధాలా సహాయం అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బస్సు ప్రమాదం జరిగిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, బాధిత కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలు అందించిందని గుర్తుచేశారు. తాను కూడా ఆసుపత్రులకు వెళ్లి బాధితులను పరామర్శించానన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఆర్థిక సహాయాలు కూడా త్వరలోనే బాధితులకు అందజేస్తామని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, పార్టీ నాయకులు పెగడ శ్రీను, మోహన్, బండారు సోమరాజు, మాల్యాద్రి, పంది లక్ష్మీనారాయణ, సిరిగిరి కొండారెడ్డి, నరసింహం, వలేటి మధు, తదితరులు పాల్గొన్నారు.





## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, మే 13)

అన్న క్యాంటీన్‌తో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమీషనర్ పర్వతనేని శ్రీధర్ నిర్వహకులకు సూచించారు. బుధవారం పురపాలక సంఘం పరిధిలోని తీగలగొంది లోని అన్న క్యాంటీన్ ను మునిసిపల్



కమీషనర్, అడ్వైజర్ కమిటి సభ్యులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ శ్రీధర్ అన్న క్యాంటీన్ రిజిస్టర్ తనిఖీ చేసి వివరాలు తెలుసుకున్నారు. క్యాంటీన్ కు భోజనం కోసం వచ్చిన వారితో మాట్లాడి ఆహారం నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ లో పేదలకు తక్కువ ధరకే నాణ్యమైన ఆహారం లభించడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. క్యాంటీన పరిసరాలను పరిశీలించారు. అనంతరం నిర్వాహకులతో మాట్లాడుతూ అన్న క్యాంటిన్ కు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటె తెలపాలని సూచించారు.

## జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యేలు దామచర్ల, ముత్తుముల



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 13)

ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజును బుధవారం ఒంగోలులోని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ఒంగోలు, గిద్దలూరు ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్‌రావు, ముత్తుముల అశోక్‌రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు పలు విషయాలపై చర్చించారు.

## అంగన్వాడీ కేంద్రం ఆకస్మిక తనిఖీ చిన్నారులతో సందడి - తల్లులతో ముఖాముఖి

(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, మే 13)

మార్కాపురం జిల్లా ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం పద్మావతి బుధవారం తర్లుపాడులోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలోని రికార్డులను, అందుతున్న సేవలను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ తనిఖీలో భాగంగా పీడీ పద్మావతి 3 నుండి 6 సంవత్సరాల వయస్సు గల ప్రిస్కూల్ చిన్నారులతో కలిసి ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్నారు. చిన్నారుల విద్యా ప్రమాణాలను, వారికి అందిస్తున్న పౌష్టికాహారం పై ఆరా తీశారు. అనంతరం అక్కడికి వచ్చిన గర్భిణులు, బాలింతలతో ఆమె మాట్లాడారు. ప్రభుత్వ పౌష్టికాహార కిట్లు సక్రమంగా అందుతున్నాయా? నాణ్యత ఎలా ఉంది? అని అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ సేవలపై పర్యవేక్షణలో భాగంగా లబ్ధిదారులకు వచ్చే ఐవీఆర్ కాల్స్ గురించి ఆమె ప్రత్యేకంగా వివరించారు. ప్రతి నెలా 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు లబ్ధిదారుల ఫోన్లకు కాల్స్ వస్తాయని తెలిపారు. ఈ కాల్స్ ద్వారా తమకు అందుతున్న ఆహారం, సేవల పై అభిప్రాయాలను నిర్భయంగా తెలియజేయాలని తల్లులకు సూచించారు. అంగన్వాడీ కార్యకర్తలు విధుల్లోనిర్లక్ష్యం వహించకుండా, చిన్నారుల ఆరోగ్యం, విద్యా వికాసానికి కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ కృష్ణవేణి, అంగన్వాడీ సిబ్బంది, తల్లులు పాల్గొన్నారు.






## డీసీసీ బ్యాంక్ చైర్మన్‌ను కలిసిన 1985-86 పదో తరగతి పూర్వ విద్యార్థులు

(షణ్ముఖ వెలుగు, బద్వేల్, మే 13)

త్వరలో నిర్వహించ తలపెట్టిన 1985-86 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం విజయవంతానికి కడప జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డీసీసీబీ) చైర్మన్‌ను వారి సహాధ్యాయులు మర్యాదపూర్వకంగా కలిశారు. బద్వేల్‌లో జరగబోయే ఈ ఆత్మీయ కలయికకు తమ మిత్రుడు, డీసీసీబీ చైర్మన్‌ను ఆహ్వానిస్తూ, కార్యక్రమ ఏర్పాట్లపై చర్చించారు. ఈ సందర్భంగా తమతో కలిసి చదువుకున్న మిత్రుడు జిల్లా స్థాయి పదవిని అధిష్టించినందుకు పూర్వ విద్యార్థులంతా సంతోషం వ్యక్తం చేస్తూ ఆయనను ఘనంగా శాలువా కప్పి, పూలమాలలతో అభినందనలు తెలియజేశారు. రాబోయే సమ్మేళనానికి తప్పకుండా హాజరై, పాత జ్ఞాపకాలను నెమరువేసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు. చైర్మన్‌ను కలిసిన వారిలో పూర్వ విద్యార్థులు తులసి వెంకట శివ నారాయణ, తుమ్మలపెంట సుధాకర్, గోనుగుంట్ల వెంకట సతీష్, నిమ్మకాయల శ్రీరాములు రెడ్డి, విద్యాసాగర్, జయన్న, బాల నరసింహులు, చెన్న కృష్ణారెడ్డి, బాల నరసింహులు (చిన్ని), రమణారెడ్డి, చెన్నారెడ్డి, చెన్నకేశవతో పాటు పలువురు మర్యాదపూర్వంగా కలిసి జరగబోవు పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళన కార్యక్రమాన్ని జయప్రదనికి ప్రతి ఒక్కరు పాల్గొనాలని వారు కోరారు.







## కరేడు పిహెచ్‌సిలో కిశోర వికాసం వేసవి సెలవుల కార్యక్రమం

సూపర్వైజర్ ఎం నాగలక్ష్మి






(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మే 13)

మండల పరిధిలోని కరేడు పిహెచ్‌సి నందు బుధవారం సిడిపిఓ డి మాధవిలత ఆదేశాల మేరకు సూపర్వైజర్ ఎం నాగలక్ష్మి ఆధ్వర్యంలో మెడికల్ ఆఫీసర్ శ్రీజారెడ్డి సమక్షంలో కిశోర వికాసం వేసవి సెలవులు కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా డాక్టర్ మాట్లాడుతూ రక్తహీనత ఎలా వస్తుంది, ఎలా నివారించాలి, అనే విషయాలు అన్నీ తెలియజేశారు. ఇందులో భాగంగానే కిషోరి బాలురులకు రక్త హీనత వస్తే ఎలాంటి వ్యాధులు రావచ్చును. వాటిని ఎలా నివారించాలి, వాటికి ఎలాంటి ఆహారం తీసుకోవాలి అని తెలియజేశారు. ఆల్బెండజోల్ మాత్రలు, హెల్త్ ఎడ్యుకేషన్, బాల్యవివాహాల గురించి వివరించారు. సూపర్వైజర్లు అందరూ చదువుకోవాలని పిల్లలు స్కూల్ మానేయరాదని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, కిషోరి బాలికలు, కిషోరి బాలురు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యేలు దామచర్ల, ముత్తుముల







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 13)

కరిచేటి గడ్డం వారి పంచల, ఓణీల వేడుకలో ఒంగోలు, గిద్దలూరు ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్‌రావు, ముత్తుముల అశోక్‌రెడ్డిలు పాల్గొని శ్రీ చరణ్, శాన్విలను ఆశీర్వదించారు.ముందుగా నిర్వాహకులు ఎమ్మెల్యేలకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నగర పార్టీ అధ్యక్షులు బండారు మదన్, బొడ్డపాటి వెంకట్, సూపర్ బజార్ చైర్మన్ పల్లపోతు వెంకటేశ్వర్లు, టిడిపి సీనియర్ నాయకులు పాలపర్తి లక్ష్మీనారాయణ, యాలటూరి రవి, ఎస్‌కె సిద్ధిక్ (బబ్లు), మేనమామలు, మేనత్తలు గడ్డం పోతురాజు, జ్యోతి, గడ్డం ఆదినారాయణ, పద్మ, తాతయ్య, నాయనమ్మలు కరిచేటి సుబ్బారావు, సుశీల, అమ్మమ్మ కాంతమ్మ, తల్లిదండ్రులు కరిచేటి శ్రీకాంత్ సుజాత, ఇతర టిడిపి నాయకులు, మాజీ కార్పొరేటర్లు, బంధువులు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.

# సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో పారిశ్రామికవేత్తలకు స్వర్గధామంగా మారిన ఏపీ

## యాగంటి మల్లికార్జునరావు

(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, మే 13)

సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌ల ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వ హయాంలో పారిశ్రామికవేత్తలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం స్వర్గధామంగా మారింది. రాష్ట్రంలో రూ. 23 లక్షల కోట్ల పెట్టుబడులతో పారిశ్రామికవేత్తలు రాష్ట్రానికి రావడం సీఎం చంద్రబాబు పరిపాలనా దక్షతకు నిదర్శనం. పారిశ్రామికవేత్తల పెట్టుబడులతో రాష్ట్రానికి ఆర్థికపరంగా అభివృద్ధితో పాటు నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రానున్నాయి. కడప ఉక్కు కర్మాగారం నిర్మాణ పనులను ఈ నెలలోనే ప్రారంభించి 2028 నాటికి పూర్తి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం. అలాగే పుట్టపర్తిలో రూ.15 వేల కోట్లతో యుద్ధ విమానాల తయారీ కేంద్రం, ఈ నెల 15న డ్రోన్ సిటీకి శంకుస్థాపన సీఎం చేయడం రాష్ట్రానికి శుభ పరిణామం. కడపలో ఉక్కు కర్మాగారం స్థాపించడంతో ఇక ఏపీ రాష్ట్రం ఉక్కాంధ్రప్రదేశ్‌గా రాష్ట్రం అవతరించనుంది. ఇలాంటి చారిత్రాత్మక నిర్మాణాలతో రాష్ట్రాన్ని అభివృద్ధిపదంలో నడిపిస్తూ ప్రపంచం గర్వించేలా వినూత్న ఆవిష్కరణలతో రాష్ట్ర పారిశ్రామికరంగం సరికొత్త దిశగా అడుగులు వేసేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారు.

అత్యంత నాణ్యమైన ఏసీలు తయారుచేసే క్యారియర్ సంస్థ ఏపీలో రూ.1000 కోట్లతో పెట్టుబడి పెట్టడంతో పాటు 3 వేల ఉద్యోగాలను కల్పించనుంది. క్యారియర్ సంస్థ రాష్ట్రానికి రావడం మన ఏకో సిస్టం, మన సీఎం విజన్ పట్ల ఉన్న నమ్మకానికి నిదర్శనం. శ్రీసిటీలో 250 కి పైగా కంపెనీలు ఉన్నాయి. శ్రీ సిటీ కేవలం ఇండస్ట్రియల్ పార్కు మాత్రమే కాదు 8500 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఇదో గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్. ఇక్కడి నుంచి 6 బిలియన్ డాలర్లకు పైగా ఎగుమతులు జరుగుతాయి 70 వేల మందికి పైగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించబడతాయి. శ్రీసిటీ మేక్ ఇన్ ఇండియా, మేడిన్ ఆంధ్ర ప్రదేశ్ గా నిలుస్తుంది. ఇది కూటమి ప్రభుత్వ విజయం.

**సీఎం చంద్రబాబు విజనరీకి నిదర్శనం**

ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కలయిన విశాఖపట్నం కేంద్రంగా



దక్షిణ తీర రైల్వే జోన్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం గెజిట్ విడుదల చేయడం ఆంధ్రుల విజయం. సీఎం చంద్రబాబు అకుంఠిత దీక్షకు లభించిన ఫలితం ఇది. 2014 విభజన చట్టంలోని హామీని సాధించేందుకు సీఎం చంద్రబాబు అప్పటినుంచి ఇప్పటివరకు కేంద్రంపై ఒత్తిడి తెచ్చి సుదీర్ఘ పోరాటం చేశారు. 2019లో జోన్ ప్రకటన రాగా నేడు గెజిట్ విడుదలై కార్యరూపం దాల్చింది. జూన్ ఏర్పాటుతో స్థానిక యువతకు వేలాదిగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయి సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ఐకానిక్ బ్రాండ్ అయిన బుల్లెట్ రాయల్ ఎన్ఫీల్డ్ సంస్థ రూ.2508 కోట్ల భారీ పెట్టుబడితో తిరుపతి జిల్లా సత్యవేడులో ఏర్పాటు కానుంది. ఏపీ రాష్ట్ర పారిశ్రామిక చరిత్రలోనే ఈ మెగా ప్లాంట్ ఓ మైలురాయి. తద్వారా సుమారు 5000 మంది యువతకు ఉపాధి కలగనుంది. మేడిన్ రాయలసీమ ట్యాగ్ తో తయారయ్యే బుల్లెట్టు బైకులు ఇక ప్రపంచ వీధుల్లో పరుగులు తీస్తూ బుల్లెట్ వేగంతో ఏపీ పారిశ్రామిక ప్రగతిని దూసుకుపోయేలా చేయనున్నాయి.

ప్రపంచంలోనే మేటి ఐటీ గూగుల్ దిగ్గజ డేటా సెంటర్ ను విశాఖపట్నంలో ఆ సంస్థ వారు ఏర్పాటు చేయనున్నారు. దీనితో పాటు ఇన్ఫోసిస్ వంటి పలు సాఫ్ట్వేర్ కంపెనీలను ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు కృషి చేయనుంది. ఈ డేటా సెంటర్ ఐటి రంగంలో విప్లవాత్మక మార్పుకు నాంది. తద్వారా విశాఖ సైబర్ సిటీగా మారే అవకాశం ఉంది. భారతదేశానికి వచ్చిన పెట్టుబడులలో 25 శాతం పెట్టుబడులు ఏపీ రాష్ట్రానికి రావడం అభినందనీయం. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడంలో సీఎం చంద్రబాబు తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాలే ఇందుకు నిదర్శనం. త్వరలోనే సీఎం చంద్రబాబు రాష్ట్ర రాజధాని అమరావతిని పూర్తి చేస్తారు. అలాగే రాష్ట్ర జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు పనులను 2027 నాటికి పూర్తి చేసే లక్ష్యంతో పనులు జరుగుతున్నాయి.

అలాగే మాచర్ల నియోజకవర్గం ఎంపీ లావు కృష్ణదేవరాయులు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి నేతృత్వంలో అభివృద్ధి పథంలో దూసుకుపోతుంది. నియోజకవర్గానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి భారీగా నిధులు తీసుకురావడంలో ఇరువురు నాయకుల కృషి అనిర్వచనీయం తక్కువ కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని, సంక్షేమాన్ని చూసి ఓర్వలేని వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కూటమి ప్రభుత్వంపై విషం చిమ్ముతుంది. రాష్ట్రానికి పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టేందుకు రానీకుండా అడ్డుకునేందుకు వారిపై కుట్రలు చేయడం దుర్మార్గం. రాష్ట్ర అభివృద్ధిపై కుట్రలు చేసే వైసీపీని ప్రజలు గమనించాలని కోరుతున్నాం. కూటమితోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం 23 నెలల కాల వ్యవధిలో 23 లక్షల కోట్ల పెట్టుబడితో 23 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సుపరిపాలన చేస్తుంది.

# మహానాడు సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి







(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మే 13)

నెల్లూరు జిల్లా కొడవలూరు మండలం ఇఫ్కో కిసాన్ సెజ్ ప్రాంగణంలో మహానాడు నిర్వహణకు సంబంధించిన వివిధ కమిటీల సమావేశం బుధవారం జరిగింది. తెలుగుదేశం పార్టీ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కమిటీల సభ్యులతో కలిసి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్, రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, క్లస్టర్ ఇంచార్జి వడ్డేళ్ల రవిచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయంలో లెమన్ స్పూన్ పోటీల కార్యక్రమం





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మే 13)

మండల కేంద్రమైన ఉలవపాడు శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతుల్లో భాగంగా బుధవారం విద్యార్థులతో ముందుగా పుస్తక పఠనం చేపించి అనంతరం పిల్లలో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికితీసే క్రమంలో లెమన్ స్పూన్ ఆటను ఆడిపించడం జరిగింది. ప్రతిరోజు కంటే ఈ రోజు ఎక్కువ మంది విద్యార్థులు హాజరైనారు. ఈ కార్యక్రమానికి హాజరైన విద్యార్థులకు గ్రంథాలయ భవన దాత కోటిరెడ్డి సుచరితారెడ్డి, స్వర్గీయ దేవరపల్లి వెంకట కృష్ణారెడ్డి పేరు మీద విద్యార్థులకు స్నాక్స్ అందించి పిల్లల ప్రేమకు పాత్రులైనారు. వారికి గ్రంథ పాలకుడు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి 49 మంది విద్యార్థులు హాజరైనట్లు గ్రంథాలయ పాలకుడు డి కోటేశ్వరరావు తెలిపారు.

# వేటపాలెం విద్యాశాఖకు ప్రింటర్ కోసం రూ.10వేల చెక్కు అందజేత



(షణ్ముఖ వెలుగు, వేటపాలెం, మే 13)

మండల విద్యాశాఖ కార్యాలయంలో అవసరాల నిమిత్తం ప్రింటర్, స్కానర్ కొనుగోలుకు పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో రూ.10 వేల చెక్కును మండల విద్యాశాఖ అధికారి కౌతవరపు శ్రీనివాసరావుకు అందజేశారు. సంఘ అధ్యక్షులు సుబ్బారావు చేతుల మీదుగా చెక్కు అందించారు. ఈ సందర్భంగా ఎంఈవో శ్రీనివాసరావు మాట్లాడుతూ, తాను వేటపాలెం విద్యాశాఖకు వచ్చిన కొద్ది కాలంలోనే పట్టభద్రుల సంఘం విద్యాభివృద్ధికి చేస్తున్న సేవా కార్యక్రమాలు తెలుసుకుని అభినందించానన్నారు. మండలంలోని పాఠశాలల అభివృద్ధికి సంఘం అందిస్తున్న సహకారం ప్రశంసనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి ఎస్వీఎల్ ప్రసాద్, కోశాధికారి సజ్జా శ్రీధర్, ఉపాధ్యక్షులు బుర్ర సాంబశివరావు, సభ్యులు నాగరాజు, కంప్యూటర్ ఆపరేటర్ సోమయ్య, రంగనాథ్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ పథం కార్యక్రమం పరిశీలించిన డీఎల్‌డీవో సువార్తమ్మ

(షణ్ముఖ వెలుగు, కొరిశపాడు, మే 13)

మండలంలోని మేదరమెట్ల గ్రామంలో బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ పథం కార్యక్రమాన్ని అధికారులు విస్తృతంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని జిల్లా స్థాయి అధికారి డీఎల్‌డీవో సువార్తమ్మ స్వయంగా సందర్శించి పరిశీలించారు. గ్రామంలో చేపడుతున్న పారిశుధ్య పనులు, చెత్త సేకరణ, కాలువల శుభ్రత, ప్రజలకు అందిస్తున్న పారిశుధ్య సేవలపై ఆమె వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి లక్ష్మీకాంత్, ఈఓఆర్డీ చంద్రశేఖర్‌లను శానిటేషన్ పనుల పురోగతి గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో పారిశుధ్య నిర్వహణ మెరుగ్గా కొనసాగుతుండటంపై ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా అధికారులు నిరంతరం చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం డీఎల్‌డీవో సువార్తమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలను పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దే లక్ష్యంతో స్వచ్ఛ పథం కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. ప్రతి గ్రామస్థుడు పారిశుధ్యంపై బాధ్యతతో వ్యవహరించి కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా తడి, పొడి చెత్తను వేర్వేరుగా నిర్వహించాలని సూచించారు. ప్రజల సహకారంతోనే గ్రామాల్లో శాశ్వత పరిశుభ్రత సాధ్యమవుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.







# విదేశీ మారక ద్రవ్య పొదుపే దేశ రక్షణకు మార్గం



(షణ్ముఖ వెలుగు, వేటపాలెం, మే 13)

పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ వాతావరణం ప్రభావంతో విదేశీ దిగుమతుల్లో ఏర్పడుతున్న ఇబ్బందులు, రాబోయే ఆర్థిక మాంద్య పరిస్థితులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పట్టభద్రుల సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు అన్నారు. ఈ మేరకు నిర్వహించిన అవగాహన సదస్సుల్లో ఆయన ప్రసంగించారు. ప్రస్తుత పరిస్థితుల్లో దేశ ఆర్థిక స్థిరత్వం కోసం ప్రజలు పొదుపు చర్యలు పాటించాల్సిన అవసరం ఉందన్నారు. అవసరం లేని ఖర్చులను తగ్గించి, స్వదేశీ ఉత్పత్తుల వినియోగానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేయడం ప్రతి భారతీయుడి బాధ్యతగా భావించాలని పేర్కొన్నారు. దేశ ప్రయోజనాల దృష్ట్యా ప్రజలు త్యాగస్ఫూర్తితో ముందుకు రావాలని, పొదుపే భవిష్యత్ ఆర్థిక భద్రతకు ప్రధాన ఆధారమని ఆయన వివరించారు.

# కనిగిరి డిపోలో నూతన రిజర్వేషన్ కౌంటర్ ప్రారంభం



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, మే 13)

కనిగిరి ఆర్‌టిసి డిపోలో ప్రయాణికుల సౌకర్యార్థం నూతన రిజర్వేషన్ కౌంటర్‌ను బుధవారం డిపో మేనేజర్ మహమ్మద్ సయనా బేగం ప్రారంభించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ ప్రయాణికులకు వేగవంతమైన, సౌకర్యవంతమైన టికెట్ బుకింగ్ సేవలు అందించడమే లక్ష్యమని తెలిపారు. ముందస్తు రిజర్వేషన్ ద్వారా ప్రయాణికులు తమ ప్రయాణాలను సులభంగా ప్రణాళిక చేసుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ప్రత్యేకించి పండుగలు సెలవుదినాలు, రద్దీ సమయాల్లో ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా ఈ కౌంటర్ ఉపయోగపడుతుందని తెలిపారు. ఆన్‌లైన్ రిజర్వేషన్‌తో పాటు కౌంటర్ ద్వారా కూడా టికెట్లు పొందవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిపో సిబ్బంది, ప్రయాణికులు, తదితరులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com